


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 306 | కర్నూలు | శనివారం డిసెంబర్ 06 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# వెనుకబడిన పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ

**షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ప్రవేశపెట్టాం**
**జగన్ హయాంలో విద్యా వ్యవస్థను అస్థవ్యస్తం**
**లోకేశ్ ఏరికోరి విద్యాశాఖ తీసుకున్నాడు**
**బామిని పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో చంద్రబాబు**




పార్వతీపురం,డిసెంబర్5(శ్రీచక్ర) : చదువులో వెనుకబడిన పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించడానికి షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ప్రవేశపెట్టామని పేర్కొన్నారు. జగన్ హయాంలో విద్యా వ్యవస్థను అస్థవ్యస్తం చేశారని.. ఆ పరిస్థితిని తమ ప్రభుత్వంలో చక్కదిద్దామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో స్పష్టమైన విధానంతో ముందుకెళ్తున్నామని వివరించారు.స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చదివారని.. రాష్ట్రంలోని విద్యార్థులను కూడా అదే స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. లోకేశ్ కోసం తాను ఎప్పుడూ స్కూలుకు వెళ్లలేదని చెప్పుకొచ్చారు. ఏపీ విద్యశాఖలో నూతన ఒరవడి సృష్టిస్తానని లోకేశ్ అన్నారని.. ఈ విషయంలో తాను ఆశీర్వదించానని పేర్కొన్నారు. ఏపీ వ్యాప్తంగా పేరెంట్ టీచర్స్ మీటింగ్స్‌ను శుక్రవారం నిర్వహించారు. మన్యం జిల్లా బామినిలో జరిగిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. తమ ప్రభుత్వంలో అత్యాధునిక విద్యను అందించడానికి కృషి చేస్తున్నామని వ్యాఖ్యానించారు. ఆ దిశగా ఉపాధ్యాయుల్లో నైపుణ్యాలు పెంపొందించ డానికి విదేశాల్లో శిక్షణ ఇస్తున్నామని వివరించారు. వారి ద్వారా దశల వారిగా.. ఉపాధ్యాయులు అందరికీ.. ప్రపంచ స్థాయి విద్యపై శిక్షణ ఇస్తామని తెలిపారు. గతంలో ఉపాధ్యాయులను అనేక వేధింపులకు గురి చేశారని ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ ఉపాధ్యాయులను గౌరవించడమే ప్రథమ కర్తవ్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను గౌరవించటంతో పాటు పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దుతామని వ్యాఖ్యానించారు సీఎం చంద్రబాబు. కేంద్రంలో వికసిత్ భారత్ తీసుకువస్తే రాష్ట్రంలో స్వర్ణాంధ్రా నినాదంతో ముందుకెళ్తున్నామని తెలిపారు. భవిష్యత్‌లో పిల్లలు, ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి, ఉద్యోగాలు కల్పించే స్థాయికి చేరుతారని తాను ఆశిస్తున్నానని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో వినూత్నమైన మార్పులు చేయడం అభినందనీయమని ప్రశంసించారు. ముస్తాబు కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి తీసుకువచ్చారని కొనియాడారు. ముస్తాబు కార్యక్రమాన్ని రాష్ట్రంలో అన్ని పాఠశాలలు, కళాశాలల్లో తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ప్రస్తుతం వినూత్నమైన ఆలోచనలతో ముందుకెళ్తున్నారని.. నూతన ఆవిష్కరణలు రూపొందిస్తున్నారని ప్రశంసించారు. ఈ ఏడాది జనవరిలో స్టూడెంట్ ఇన్నోవేషన్ సమ్మిట్ నిర్వహిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. విద్యార్థులు నైతిక విలువలు అలవర్చుకోవాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సూచించారు. పిల్లలు అంటే తనకు చాలా ఇష్టమని.. అందుకే సీఎం చంద్రబాబును అడిగి విద్యాశాఖను తీసుకున్నానని ప్రస్తావించారు. తనకు పేరెంట్స్ మీటింగ్స్ అంటే చాలా భయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రకేసరి విద్యార్థి దశను ప్రస్తావించారు. అలాగే, శ్రీకాకుళం జిల్లా రచయిత కారా మాస్టరు (కాళీపట్నం రామారావు) సేవలను కొనియాడారు. తాను చదువుకున్నప్పుడు ఎప్పుడూ తన తల్లిదండ్రులు పేరెంట్స్ మీటింగ్‌కు రాలేదని చెప్పుకొచ్చారు. పిల్లలు, తల్లిదండ్రుల త్యాగాలను మరవకూడదని సూచించారు. తల్లి ప్రేమ, తండ్రి త్యాగం ఎంతో గొప్పదని చెప్పుకొచ్చారు. తల్లికి చెప్పలేని ఏ పని కూడా చేయకూడదని సూచించారు. మహిళలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు మంత్రి నారా లోకేశ్. పాఠ్యపుస్తకాల్లోనూ.. కవర్ పేజీల్లో ఎక్కడ కూడా మహిళలు ఇంటి పని చేస్తున్న చిత్రాలు ప్రచురించకుండా తగ్గించామని చెప్పుకొచ్చారు. 906 పాఠశాలల్లో అనేక విద్యా సంస్కరణలు తీసుకువచ్చామని




వివరించారు. ఉపాధ్యాయుల బదిలీల్లో పారదర్శకత తీసుకువచ్చామని పేర్కొన్నారు. లీప్ యాప్ ద్వారా పిల్లల ప్రగతి, హాజరు, ఇతర విషయాలన్నీ తల్లిదండ్రులు తెలుసుకునే సదుపాయం కల్పించామని వివరించారు. 2029 నాటికి ఏపీలో విద్యావ్యవస్థను దేశంలోనే ప్రథమ స్థానానికి తీసుకువస్తానని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

# గురువును దైవంగా భావించే సంస్కృతి మనది

**మనపై ఉపాధ్యాయుల ప్రభావమే ఎక్కువ**
**చదువుకు మీడియం అడ్డంకి కాదు**
**చిలకలూరిపేట పేరెంట్స్ మీట్‌లో పవన్ కళ్యాణ్**



పల్నాడు,డిసెంబర్5(శ్రీచక్ర) :గురువును దైవంగా భావించే అరుదైన సంస్కృతి మనదని, తల్లిదండ్రుల కంటే ఉపాధ్యాయులే మనల్ని ఎక్కువగా ప్రభావితం చేస్తారని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. చదువు చాలా బలమైన ఆయుధమని, లక్ష మెదల్లను కదిలించే శక్తి విద్యకు మాత్రమే సాధ్యమని అన్నారు. ఏ మాధ్యమంలో చదివామనేది ముఖ్యం కాదని.. విభిన్న అంశాలపై పట్టు సాధించడం ముఖ్యమని సూచించారు. అబ్దుల్ కలాం వంటి వారు తమిళ మాధ్యమంలో చదివి మిసైల్ మ్యాన్‌గా, రాష్ట్రపతిగా ఎదిగారని గుర్తుచేశారు. చిలకలూరిపేట ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశంలో పవన్ కళ్యాణ్ మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో




ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి సమావేశాలు నిర్వహించాలన్న మంత్రి లోకేష్ ఆలోచన అద్భుతమని డిప్యూటీ సీఎం ప్రసంసించారు. మైలవరపు కృష్ణ తేజ తాతగారు గుండయ్య పేరుతో కూడలి ఉండటం ఆయన సేవా నిరతిని గుర్తు చేసిందన్నారు. అప్పట్లో పెద్దలు పాఠశాలలకు స్థలాలు ఇచ్చేవారని, కానీ ఇప్పుడు కొందరు స్థలాలు లాక్కుంటున్నారని అగ్రహాం వ్యక్తం చేశారు.ఈ క్రమంలోనే పవన్ కళ్యాణ్ పలు కీలక విషయాల గురించి మాట్లాడారు. పిఠాపురంలో విద్యార్థుల మధ్య చిన్న గొడవను కులాలకు అంటగట్టారని మండిపడ్డారు. కేరళలో తల్లిదండ్రుల సంఘాలు చాలా బలంగా ఉంటాయని, క్రియాశీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి సమావేశాల కారణంగా పిల్లల బలాబలాలు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. తల్లికి వందనం కార్యక్రమం 67 లక్షల మందికి అందించినట్లు తెలిపారు. పిల్లలు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ చాలా అద్భుతంగా ఉందని, వారు తయారు చేసిన పరికరాలు నైపుణ్యాన్ని తెలియజేస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు.

# భారత్,రష్యాల శాంతిమార్గం


**భారత్ ఎల్లప్పుడూ శాంతిపక్షమే**
**దైత్యంతోనే రష్యా, ఉక్రెయిన్‌లు విభేదాల పరిష్కారం**
**పుతిన్‌తో భేటీలో ప్రధాని మోడీ స్పష్టీకరణ**

న్యూఢిల్లీ,డిసెంబర్5(శ్రీచక్ర) శాంతిపక్షానే భారత్ నిలుస్తుందని, ఉక్రెయిన్ సంక్షోభాన్ని శాంతియుతంగా, చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు సహకరిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్ తో శుక్రవారం జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ప్రధాని పాల్గొన్నారు. అనంతరం ప్రధాని మాట్లాడుతూ, దేశాల సంక్షేమం శాంతి మార్గంలోనే ఉందని, దౌత్యం ద్వారానే రష్యా, ఉక్రెయిన్‌లు విభేదాలను పరిష్కరించుకుంటారనే నమ్మకం తనకు ఉందని చెప్పారు. భారత్, రష్యా కలిసి ప్రపంచాన్ని శాంతి మార్గంలో నడిపిద్దామని పుతిన్‌తో అన్నారు. ఉక్రెయిన్ సంక్షోభం మొదలైనప్పటి నుంచి పుతిన్ ప్రభుత్వం భారత్‌పై విశ్వాసం ఉంచి ప్రతి విషయాన్ని తమతో పంచుకుందని మోదీ అన్నారు. ఇరుదేశాల మధ్య నమ్మకం అనేది గొప్ప బలమని, ఇదే విషయాన్ని తాము పదేపదే చెబుతూ



వచ్చామని, ప్రపంచానికి కూడా తెలియజేశామని అన్నారు. ఇటీవల కాలంలో గ్లోబల్ నేతలతో తాను ఎప్పుడు మాట్లాడినా ఇండియా తటస్థం కాదనీ, ఇండియాకు స్పష్టమైన వైఖరి ఉందని, శాంతియుతంగా జరిగే ఏ పరిష్కారానికైనా తమ మద్దతు ఉంటుందని చాలా స్పష్టంగా చెప్పామని మోదీ తెలిపారు. భారత్-రష్యా మధ్య భాగస్వామ్యానికి ఇంధన భద్రత అనేది బలమైన స్తంభం వంటిందని, పరస్పర లాభదాయక సహకారాన్ని తాము కొనసాగిస్తామని మోదీ చెప్పారు. సివిల్ న్యూక్లియర్ ఎనర్జీలో తమ భాగస్వామ్యం దశాబ్దాల నాటిదని, క్రిటికల్ మినిరల్స్ అంశంలోనూ పరస్పర సహకారం తప్పనిసరని అన్నారు. ఆర్థిక సహకారం పెంపునకు విజన్ 2023 డాక్యుమెంట్‌పై ఉభయదేశాలు సంతకం చేసినట్టు చెప్పారు.

# దేవస్థానం సంపద దేవునిదే.. సుప్రీం సంచలన తీర్పు



దేవస్థానాలకు సంబంధించిన సంపదపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సంచలన తీర్పు నిచ్చింది. దేవస్థానం సంపద దేవునిదేనని స్పష్టం చేసింది. దేవస్థానం డబ్బును సహకార బ్యాంకుల మనుగడకు ఉపయోగించరాదని తేల్చి చెప్పింది. దేవస్థానం డిపాజిట్లను తిరిగి ఇవ్వాలన్న కేరళ హైకోర్టు ఆదేశాలను కేరళ సహకార బ్యాంకులు సుప్రీంకోర్టులో సవాలు చేశాయి. దీనిపై సీజేఐ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం తాజాగా విచారణ చేపట్టింది. కేరళ హైకోర్టు తీర్పులో తప్పేమీ లేదని సుప్రీంకోర్టు తెలిపింది.విచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ.. 'సహకార బ్యాంకుల్ని కాపాడటం కోసం గుడి డబ్బుల్ని వాడతారా? దేవుడి డబ్బుల్ని కేవలం గుడి ప్రయోజనాల కోసం మాత్రమే వాడాలి.

# రంగంలోకి దిగిన కేంద్రప్రభుత్వం

**ఇండిగో సంక్షోభంపై దర్యాప్తునకు ఆదేశం**
**సర్వీసుల పునరుద్దరణకు తక్షణ చర్యలు**
**కాల్ సెంటర్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు**

న్యూఢిల్లీ,డిసెంబర్5:(శ్రీచక్ర) ఇండిగో సంక్షోభంపై విచారణకు కేంద్రం ఆదేశించింది. సంక్షోభం నేపథ్యంలో సమస్యను పరిష్కరించేందుకు వెంటనే కేంద్రం రంగంలోకి దిగింది. నిర్వహణాపరమైన లోపాల కారణంగా దేశీయ విమానయాన సంస్థ ఇండిగో విమాన సర్వీసులకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. దాంతో వేలాది మంది ప్రయాణికులు అవస్థలు పడుతుండగా.. ఈ గందరగోళం ఇప్పుడప్పుడే కొలిక్కి వచ్చేలా కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో కేంద్రం రంగంలోకి దిగింది. శుక్రవారం ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించింది. సేవల్లో అంతరాయానికి గల కారణాలను విచారించనుంది. బాధ్యులను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని




వెల్లడించింది. భవిష్యత్తులో ఇలాంటి అంతరాయాలు చోటుచేసుకోకుండా ఈ విచారణలో భాగంగా అధికారులు సిఫార్సులు చేయను న్నారు. ఇక ప్రస్తుత పరిస్థితులపై పౌరవిమానయాన శాఖ నిరంతరం సమీక్ష జరుపుతోంది.సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటోంది. ప్రయాణికులకు ఎప్పటికప్పుడు అప్‌డేట్లు అందించేలా 24/7 అందుబాటులో

# గ్లోబల్ సమ్మిట్ విజయవంతం కావాలి

**సందేశం పంపిన సోనియాగాంధీ**

న్యూఢిల్లీ,డిసెంబర్5(శ్రీచక్ర) తెలంగాణ అభివృద్ధిలో రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కీలక పాత్ర పోషించ నుందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ సోనియాగాంధీ సందేశం పంపించారు. డిసెంబర్ 8,9 తేదీల్లో సమ్మిట్ జరుగనుంది. ఇటీవలే సిఎం రేంవత్ కాంగ్రెస్ అగ్రనేతలకు ఆహ్వానాలు అందించారు. ఈ క్రమంలో సోనియా శుభాకాంక్షలు తెలుపుతూ సందేశం పంపడం విశేషం. రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన కీలక ప్రాజెక్టులు, ప్రణాళికల్లో భాగస్వాములు కావాలనుకునే వారికి ఈ సదస్సు వేదికగా నిలుస్తుందన్నారు. అర్బన్, సెమీ అర్బన్, గ్రామీణ వ్యవసాయాభివృద్ధి ప్రాజెక్టులకు సమ ప్రాధాన్యం ఇచ్చేలా మూడంచెల వ్యూహంతో తెలంగాణ ముందుకు సాగుతోందని సోనియా తన సందేశంలో పేర్కొన్నారు. తెలంగాణలోని మానవ, సహజ వనరులు, ప్రజల వ్యాపార, సాంకేతిక నైపుణ్యాలు, అంతర్జాతీయ ప్రతిభ అభివృద్ధికి సమ్మిట్ మరింత తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఈ నెల 8, 9వ తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించనున్నందుకు... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సోనియాగాంధీ అభినందనలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి సీఎం చేస్తున్న కృషి విజయవంతం కావాలని ఆమె ఆకాంక్షించారు.

శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY

శనివారం డిసెంబర్ 06 2025

# సంపాదకీయం

## ఓట్ల రాజకీయంలో కుదేలవుతున్న ఆర్థిక వ్యవస్థ !

సమాజాం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలను ప్రభుత్వాలు అస్సలు పట్టించుకోవడం లేదు. ఏదైనా ఘోరం జరినప్పుడు సంతాపం తెలియచేయడం..తరవాత మర్చిపోవడం షరమామూలుగా మారింది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో పాలనలో కొత్తదనం కనిపించడంలేదు. భవిష్యత్ నిర్మాణం దిశగా వారి ఆలోచనలు లేవు. అధికారం ఉందికదాని ప్రజాధానం వృధాగా ఖర్చు చేస్తున్నారు. లక్షల కోట్లు అప్పులు చేసి కుప్పలు పెడుతున్నారు. కెసిఆర్, జగన్ బాటలోనే రేవంత్, చంద్రబాబు నాయుడుల పాలన సాగుతోంది. ఉట్టి కెగరలేనమ్మ ఆకాశానికి ఎగిరిందన్న రీతిలో పాలకుల తీరు ఉంది. తెలంగాణలో స్థానిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఇక్కడ గ్రామాల్లో ప్రధానంగా కోతల బెడద విపరీతంగా ఉంది. గత సిఎం కెసిఆర్ కోతులు వాపస్ పోవాలె అని నినాదం ఇచ్చారు. అది అక్కడికే ఆగిపోయింది. కోతులుకూడా కెసిఆర్‌వి కోతలే అనుకున్నాయేమో గ్రామాలు వదలడం లేదు. గ్రామాలు మొదలుకుని పట్టణాల వరకు వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. మొన్నటికి మొన్న వీధి కుక్కల బారిన పడి ఓ మూగబాలుడు ఆస్పత్రి పాలయ్యాడు. వీటిని నిరోధించే కార్యక్రమం చేపట్టడం లేదు. కోతుల కారణంగా తెలంగాణ పల్లెల్లో జనజీవనం తీవ్ర ప్రభావం చూపుతోంది. పంటలు నాశనం అవుతున్నాయి. ఇళ్లన్నీ ధ్వంసం అవుతున్నాయి. ప్రజలపై పడి రక్కుతున్నాయి. దీంతో ప్రతి ఇల్లూ ఓ జైలులాగా తయారయ్యింది. ఇంటికి గేట్లు పెట్టుకుని ప్రజలు తాళాలు వేసుకుంటున్నారు. తినడానికి గతిలేని వారు కూడా ఇంటికో గేటు పెట్టుకోవడం తప్పనిసరి అయ్యింది. తాజాగా ఈ విషయాన్ని చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి లోక్‌సభలో ప్రస్తావించారు. తెలంగాణతో పాటు దేశం యావత్తూ సమస్య ఉందన్నారు. దీనిపై జాతీయ విధానం తీసుకోవాలని, కోతుల నిర్మూలన చర్యలు తీసుకోవాలని కోరారు. కానీ ఆయన అధికారపార్టీ ఎంపి అయినా చెవిటివాడి ముందు శంఖం పూరించినట్లే. దీనిపై స్పందిస్తారని అనుకోవడానికి లేదు. ఎందుకంటే పార్లమెంట్ ఆవరణలోకి కుక్కతో వచ్చారని కాంగ్రెస్ ఎంపి రేణుకాచౌదరిపై అధికార పార్టీ ఎంపి జగదాంబికాపాల్ రచ్చ చేశారు. ఇలాంటివి చేయడం సులభమే కానీ..వీధి కుక్కల బెడదను తప్పించే ప్రయత్నం మాత్రం చేయరు. ఇక ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉచిత బస్సు పేరుతో వందలకోట్లు తగలేస్తున్నారు. ఉచిత బస్సు బదులు టిక్కెట్ల రేట్లు తగ్గించి, రోడ్లు వేసి, బస్ సర్వీసులను పెంచితే ప్రజలందరికీ ఉపయోగం. ఇవన్నీ ఎందుకు చర్చించాల్సి వస్తోందంటే సామాజిక సమస్యలపై ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యంగా ఉంటున్నాయి. గ్రామాల్లో కోతులు నిర్మూలించే వారికే ఓటు వేస్తామని పలు గ్రామాల్లో ప్రకటనలు చేస్తున్నారు. పోస్టర్లు అంటిస్తున్నారు. ఇది ప్రభుత్వానికి సిగ్గుచేటు. దీనిగురించి ఆలోచించాలి. ఇదొక్కటే కాదు..ఉచితాలపై ఆలోచించాలి. సమాజాన్ని నిర్వీర్యం చేస్తున్న ఉచిత పథకాలపై ఆలోచన చేయాలి. లేకుంటే దేశం అధోగతి పాలు కాగలదు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో పోటీపడి అమలు చేసే ఉచిత పథకాల వల్ల అభివృద్ధి కుంటు పడుతుందని గుర్తించాలి. అప్పులు చేసి ఉచిత పథకాలను అమలు చేయడం మంచిది కాదని వీరు గుర్తించడం లేదు. ఉచిత బియ్యం, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయి. ఇవే కాకుండా దండగమారి ఖర్చులు కూడా తగ్గించాలి. హెలికాప్టర్లు, ప్రత్యేక విమానాల ఖర్చులు కూడా వేలకోట్లల్లో ఉంటున్నాయి. రాజకీయ నాయకులు తమ పర్యటనలు, వ్యక్తిగత ఖర్చులు చూస్తే గుండె గుభేల్ మంటోంది. మాజీ సిఎం కెసిఆర్ ఐటి రిటర్న్ కూడా ప్రభుత్వ డబ్బులతోనే వెళ్లదీసారు. అసెంబ్లీకి రాకున్నా జగన్,కెసిఆర్ లక్షల్లో జీతాలు పొందుతున్నారు. నిజానికి ఇవన్నీ తగ్గించు కోవాల్సిందే. ప్రజలనుకూడా ఉచిత పథకాలతో సోమరిపోతులను తయారుచేయడం తప్ప మరోటి కాదు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అభివృద్ధికి సూచిక కానేకాదు. ఈ పథకాన్ని అమలుచేయాలని మహిళలెవరూ కోరలేదు. దీనిని గొప్పగా ప్రకటించుకుని ఇన్ని వందల కోట్లు ఆర్టీసికి కట్టామని చెప్పు కోవడం సిగ్గుచేటు. అర్హులైన పేదవారి అభివృద్ధికి ప్రభుత్వాలు నిర్మాణాత్మకమైన సహాయ సహకారాలు అందించడంలో తప్పులేదు. అయితే ప్రజలను సోమరిపోతులుగా మార్చే ఉచిత పథకాలు ప్రగతిని దెబ్బతీస్తాయి. ఉచిత పథకాల వల్ల అనర్హులు సైతం వాటిని పొందడం ఎలా అని చూస్తున్నారు. తప్పుడు మార్గాలు అవలంబించి తమ పేర్లు పథకాల్లో ఉండేలా పైరవీలు చేస్తున్నారు. మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం పథకం వల్ల ఒరింగేదమి లేదు. ఆ డబ్బులను రోడ్లు బాగు చేయడానికి, బస్ టిక్కెట్ రేట్లను తగ్గించి, సర్వీసులను పెంచడానికి ఉపయోగిస్తే బాగుండేది. చార్జీ చెల్లించి ప్రయాణం చేయలేని వృద్దులు, వికలాంగులు, విద్యార్థులు, మహిళలకు ఈ సౌకర్యం కల్పిస్తే అభ్యంతరం ఉండదు. కానీ అందరినీ ఒకే గాటన కట్టి అమలు చేయడం సరికాదు. ప్రభుత్వ ఉద్యోగులైన స్త్రీలు, ఆర్థికంగా ఉన్న స్త్రీలు ఈ పథకాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ఒక రకంగా చెప్పాలంటే ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అనవసర ప్రయాణాలు పెరిగాయి. దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంత నష్టం కలిగినా ఫరవాలేదు, మా పార్టీ ఎన్నికల్లో గెలవాలనే దుర్నీతిని రాజకీయ పార్టీలు అనుసరించి, ఉచిత పథకాలను అమలు చేస్తున్నాయి. వృద్దాప్య పింఛన్లు, వికలాంగుల పింఛన్ల విషయంలో అనేక అవకతవకలు బయటపడు తున్నాయి. వాస్తవిక వయసును తగ్గించి, బోగస్ ఆధార కార్డులు పొంది, వృద్దాప్య పింఛన్లు పొందుతున్న కేసులు ఎన్నో ఉన్నాయి. అంగవైకల్యం లేకపోయినా, డాక్టర్లను మేనేజ్ చేసి అనేకమంది వికలాంగుల పింఛన్లు పొందుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇక రేషన్ కార్డులు, బియ్యం జనాభాను మించి అమలు అవుతున్నాయి. రేషన్ కార్డుల ద్వారా పంపిణీ చేసే బియ్యం మాఫీయాలకు ఆదాయ వనరుగా మారింది. ఎపిలో పోర్టు నుంచి టన్నులకొద్దీ బియ్యం తరలినట్లు ప్రభుత్వమే గుర్తించింది. ప్రభుత్వం కిలో బియ్యానికి 42 రూపాయలు ఖర్చు చేస్తోంది. రేషన్ బియ్యం తినడానికి ఇష్టపడని ప్రజలు కేజీ 12 రూపాయల వంతున బయట అమ్ముకుంటున్నారు.

# విద్యారంగానికి పెద్ద పీట వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రుల మధ్య సుస్థిర సమన్వయానికి మెగా పీటీఎం3.0**

**విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలి:జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**









కర్నూలు, డిసెంబర్ 05 (శ్రీచక్ర): విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని, ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రుల మధ్య సుస్థిర సమన్వయం కోసం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ?3.0 ఏర్పాటు చేసిందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. శుక్రవారం కల్లూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 3.0 కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులను కలెక్టర్ తిలకించి, అభినందించారు. సేంద్రీయ వ్యవసాయం, రిచ్ విటమిన్ గార్డెన్, పునరుత్పాదక ఇంధన పార్క్, వాక్యూమ్ క్లీనర్ తదితర సైన్స్ ఎగ్జిబిషన్ ప్రాజెక్ట్ లను పరిశీలించి, విద్యార్థులు వివరిస్తున్న తీరును కలెక్టర్ అభినందించారు.. నిత్య జీవితంలో ఈ ప్రాజెక్టులను ఎలా ఉపయోగించాలి అని తెలుసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు, బాల్య వివాహేల నివారణ పై వేసిన విద్యార్థులు ప్రదర్శించిన నాటికలను వీక్షించారు. అనంతరం సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులకు ఆత్మవిశ్వాసం, పట్టుదల, క్రమశిక్షణ పట్ల స్ఫూర్తి కలిగించేలా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులందరూ ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని,లక్ష్య సాధన వైపు కృషి చేయాలని సూచించారు. నేను కూడా చదువు మీదే దృష్టి పెట్టి రోజుకు 14 గంటలు చదివి మెడిసిన్ (ఓఃఖా) సీటు సాధించాను. తర్వాత గ్రూప్?1 పరీక్షల్లో విజయంతో ఈరోజు జిల్లా కలెక్టర్‌గా మీ ముందున్నాను. నాకు ఈ స్థాయి రావడానికి నా తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల మార్గదర్శకత, కష్టపడి చదివిన శ్రమ కారణం అని ఆమె విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. విద్యార్థులు ఎన్ని ఇబ్బందులు వచ్చినా చదువును విడిచిపెట్టకూడదని, ఏ సబ్జెక్టు పట్ల భయం ఉంటే అదే సబ్జెక్టులో ఎక్కువగా సాధన చేసి ఆ విషయంపై పట్టు సాధించాలని సూచించారు. భయపడే సబ్జెక్టును బలహీనతగా కాకుండా అవకాశం గా తీసుకుని, ఆ సబ్జెక్టులో మాస్టర్ గా కావడానికి సంకల్పించండి అని ఆమె విద్యార్థులను ప్రోత్సహించారు. పిల్లలు ఎప్పుడూ ఆనందంగా, సానుకూల ఆలోచనలతో ఉండాలని, ఇతరులకు సహాయం చేసే మనస్తత్వం పెంచుకోవాలని, తల్లిదండ్రులు పిల్లలతో సాన్నిహితంగా ఉండి, వారి విద్యాభ్యాసాన్ని నిరంతరం ప్రోత్సహించాలని ఆమె సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే విధంగా చర్యలు తీసుకుంటోందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో పదవ తరగతి ఫలితాలు మెరుగుపరచడం లక్ష్యంగా రేపటి నుంచే 100 డేస్ యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నామన్నారు.. ప్రతి రోజు ఒక సబ్జెక్టుకు సంబంధించిన బోధన అనంతరం విద్యార్థులకు 20 మార్కుల పరీక్షలు నిర్వహించి సాయంత్రం 5.00 గంటలలోపు స్కాన్ చేసి జిల్లా కేంద్రానికి అప్‌లోడ్ చేసే విధంగా చర్యలు చేపట్టినట్టు వివరించారు. ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు ఈ కార్యక్రమాన్ని శ్రద్ధగా అమలు చేసి ప్రతి విద్యార్థి హాజరును నిర్ధారించాలని, విద్యార్థులు తమ చదువును రోజువారీ ప్రణాళికతో కొనసాగించాలని ఆమె సూచించారు. 100 రోజుల ప్రణాళికను సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాన్ని సాధించాలని, ఇది మీ భవిష్యత్తులో ఒక పెద్ద మలుపు అవుతుందని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. జిల్లాలో విద్యా వ్యవస్థను మరింత అభివృద్ధి పరచడం, విద్యార్థులు శాస్త్రీయంగా ఆలోచించే విధానాన్ని పెంచడం, బోధన?అభ్యసనంలో నాణ్యత తీసుకురావడం కోసం గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, అధికారులు, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పక్కనే భోజనం చేస్తున్న విద్యార్థిని యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకోవాలని సూచించారు. అంతకుముందు జిల్లా విద్యా శాఖాధికారి, మండల విద్యా శాఖాధికారి, పాఠశాల హెడ్మాస్టర్ విద్యాభివృద్ధి, వంద రోజుల యాక్షన్ ప్లాన్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి శామ్యూల్ పాల్,స్టేట్ ఎడ్యుకేషన్ ఒ న్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ నాగమణి, మండల విద్యాశాఖాధికారి వనజ, తహశీల్దార్ ఆంజనేయులు, పాఠశాల చైర్మన్ మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# పరహితమే పరమధర్మము


**డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, తి.తి.దే**

**గోపూజతో ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు**





మిడుతూరు, డిసెంబర్ 5 (శ్రీచక్ర): పరహితము పరమ ధర్మమని, అది హైందవ జీవన సారమని, అటువంటి హైందవధర్మాన్ని అందరూ తెలుసుకొని ఆచరించినప్పుడే దేశం సుభిక్షంగా ఉంటుందని తిరుమల తిరుపతి దేవస్థానంలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి అన్నారు తిరుమల తిరుపతి దేవస్థానంలో హిందూ ధర్మ విచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం మహిళలందరితో వేదపండితులు సురేశ్ శర్మ కుంకుమార్చనతో పాటు ముక్కోటి దేవతా స్వరూపమైన గోమాతకు పూజలు చేయించి, ఊరేగించారు. ఆలయ కమిటీ మరియు గ్రామ పెద్దలు ఊరందరికీ షడ్రుచోపేతమైన మహా ప్రసాదాన్ని అందించారు. మూడు రోజులు పాటు స్థానిక భజన మండలి చేసిన భజనలు, గరుడాద్రి వనజ కుమారి శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై చేసిన ధార్మిక ప్రవచనాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ చైర్మన్ సర్వేశ్వర రెడ్డి, గ్రామ సర్పంచ్ టి.ఉషారాణి, చిన్న పుల్లారెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ తులసిరెడ్డి, నాగిరెడ్డి, బి. ఎల్లారెడ్డి, టి.వెంకట రమణారెడ్డి, టి. వెంకటరెడ్డి, బి. రమణారెడ్డి, నీలకంఠేశ్వరప్ప, రాంభూపాల్ రెడ్డి, చిన్న ఎల్లారెడ్డి, కట్టా నాగిరెడ్డి, బి. రవీంద్రారెడ్డి, కె.మల్లికార్జున్ రెడ్డి, విశ్రాంత జిల్లా వైద్యాధికారి డాక్టర్ పూజారి మోక్షేశ్వరుడు, ధర్మ ప్రచార మండలి సభ్యులు ఎ.శివశంకర్ రెడ్డి, టి.అబ్దుల్ కరీంతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# పార్క్ భూముల రక్షణకు కఠిన చర్యలు

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**ప్రజా వనరుల సంరక్షణకు ప్రత్యేక పర్యవేక్షణ**




కర్నూలు, డిసెంబర్ 05 (శ్రీచక్ర): కర్నూలు నగరంలోని పార్క్ స్థలాలనుఅక్రమంగాకబ్జా చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ స్పష్టం చేశారు. శుక్రవారం నగరంలోని పార్కు స్థలాల్లో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడు తూ.. పార్కు స్థలాలుగా గుర్తించినఈభూమిపైఎటువంటినిర్మాణాలు, గోతులు, కొనుగోలు, అమ్మకాలు లేదా వ్యక్తిగతవినియోగాలుచట్టపరంగా అనుమతించ బోమనిస్పష్టంచేశారు.ప్రజలుఇలాంటి అక్రమ మార్పిడి, అమ్మకాల గురించి మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పార్క్ స్థలాలు ప్రజల శ్రేయస్సుకు, పర్యావరణ భద్రతకు అత్యంత అవసరమని, వాటిని రక్షించడం కార్పొరేషన్ బాధ్యత అని కమిషనర్ తెలిపారు. పార్క్ భూములపై పర్యవేక్షణను మరింతగా పెంచి, అక్రమ కార్యకలాపాల్లో పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలి

**రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్**



కర్నూలు, డిసెంబర్ 5 (శ్రీచక్ర): నగరంలోని రాజవిహార్ సెంటర్ సమిపంలో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో శివ స్వాములకు , అయ్యప్ప మాల ధరించిన స్వాములకు ఏర్పాటుచేసిన అన్న దాన కార్యక్రమాన్ని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై శుక్రవారం ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయనకు ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం శివ స్వాములు ,అయ్యప్ప మాల స్వాములతో పాటు సాధారణ భక్తులకు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆలయం అభివృద్ధి గురించి ఆలయ కమిటీ ప్రతినిధులతో ఆయన చర్చించారు .ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగా నగరంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో క్రమం తప్పకుండా పూజలు నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. శ్రీ రేణుక ఎల్లమ్మ ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు శాంతి సౌభాగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు .అలాగే గతంలో రాష్ట్ర మంత్రి, తన తనయుడు టీజీ భరత్ ఇచ్చిన హామీ మేరకు ఇక్కడ రూముల నిర్మాణం వంటి కార్యక్రమాలను నెరవేరుస్తామని వివరించారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ తమ ఆలయం అభివృద్ధికి రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్, ఆయన తనయుడు, రాష్ట్ర మంత్రి టీజీ భరత్ సహాయ సహకారాలు అందించడం ఆనందంగా ఉందని చెప్పారు. గత 23 సంవత్సరాలుగా శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారికి పూజలతో పాటు ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళుతున్నామని తెలియజేశారు.

# రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో సత్తా చాటిన మోడరన్ విద్యార్థి రామ్ సాకేత్. విజేతకు పలువురు ప్రశంసలు.

రామచంద్రపురం, డిసెంబర్ 5 (శ్రీచక్ర)వైజాగ్ లో గురువారం జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటిల్లో ఏబీసీ మోడరన్ ప్రైమరీ స్కూల్ నందు ఫోర్త్ క్లాస్ చదువుతున్న పంపన రామసాయి సాకేత్ అనే విద్యార్థి అండర్ -11 కేటగిరీలో కాటా, కుమిటే విభాగాల్లో ప్రధమ స్థానం సాధించినట్లు అకాడమిక్ డైరెక్టర్ ఎ. రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం జరిగిన అభినందన సభలో రామ్ సాకేత్ ను మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు, అకాడమిక్ డైరెక్టర్ ఎ. రమాదేవి, ప్రైమరీ స్కూల్ స్టాఫ్ అభినందించారు. రామ్ సాకేత్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని రావు, రమాదేవి ఈ సందర్భంగా ఆకాంక్ష వ్యక్తం చేశారు



# కర్నూలు శ్రీసాయి కృష్ణ డిగ్రీ కళాశాల నందు కోటి సంతకాల సేకరణ



కల్లూరు, డిసెంబర్ 5 (శ్రీచక్ర): కల్లూరు అర్బన్ 21వ వార్డు దీన్నే దేవరపాడు రోడ్డులో ఉన్న శ్రీ సాయి కృష్ణ డిగ్రీ కళాశాల నందు శుక్రవారం ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయాలని కూటమి నిర్ణయానికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించి, కళాశాల విద్యార్థుల చేత సంతకాల సేకరణలో పాల్గొని, వైయస్సార్సీపి సంక్షేమ పాలనకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

# గాయత్రీ ఎస్టేట్ కూడలి కుదింపు వేగవంతం

**ట్రాఫిక్ ఇబ్బందులను తొలగింపునకు ప్రత్యేక దృష్టి**
**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**





కర్నూలు, డిసెంబర్ 05 (శ్రీచక్ర): నగరంలోని గాయత్రీ ఎస్టేట్ కూడలి కుదింపు పనులు వేగవంతం చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. శుక్రవారం ఆయన కుదింపు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ పెరిగిపోతోందని, వీలైనంత వేగంగా ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇప్పటికే రహదారుల విస్తరణ పనులు చురుగ్గా జరుగుతున్నాయని పేర్కొన్నారు. గాయత్రీ ఎస్టేట్ కూడలి వద్ద కూడలి వెడల్పు ఉండటం కారణంగా వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కూడలిని కుదింపు చేస్తున్నామని పేర్కొన్నారు. రాజ్ విహార్ వైపు 15 అడుగులు, సి.క్యాంపు వెళ్ళే వైపు 9 అడుగులు తొలగిస్తున్నామని, రూ.28 లక్షలతో చేపడుతున్న ఈ పనులు మూడు వారాల్లో పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ పవన్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# హోంగార్డుల సంక్షేమమే ముఖ్యం

**ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**





కర్నూలు, డిసెంబర్ 05 (శ్రీచక్ర): హోంగార్డుల సంక్షేమమే ముఖ్యమని , ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. 63 వ హోంగార్డు రైజింగ్ డే సంధర్బంగా భాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో కర్నూలు అమిలియో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమనీలో జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని ఉచిత మెగా మెడికల్ క్యాంపును ప్రారంభించారు. హోంగార్డు సిబ్బంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వారికి డాక్టర్లు తగిన సూచనలు, సలహాలు తెలియజేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మీడియాతో మాట్లాడుతూహోంగార్డులకు, హోంగార్డు కుటుంబాలకు అమిలియో హాస్పిటల్ ఆధ్వర్యంలో 10 మంది డాక్టర్లతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు చేయించడం జరిగిందన్నారు. ఆరోగ్య సమస్యలుంటే ప్రాథమిక దశలోనే గుర్తించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.క్యాన్సర్ , గైనకాలజీ, పాప్ స్మియర్, బిపి, షుగర్, ఈ సి జి, 2డి ఇఇనీ కార్డియాలజీ, హిమో గ్లోబిన్ టెస్ట్ వంటి తదితర ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే వారు తమ విధులను బాగా నిర్వహించవచ్చన్నారు. వైద్యుల బృందాన్ని అభినందిస్తున్నామన్నారు. కర్నూలు అమిలియో హాస్పిటల్ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ జబ్బులు ఏమైనా ఉంటే ఆరోగ్య భద్రత స్కీమ్ క్రింద వైద్య పరీక్షలు చేయించుకుని జాగ్రత్తలు తీసుకోవచ్చున్నారు. స్క్రబ్ టైఫస్ వ్యాధి ఎక్కువగా వస్తుందన్నారు. పంట పోలాలలో పని చేసే రైతులకు పురుగు కుట్టినప్పుడు జ్వరం ఎక్కువగా వస్తుందన్నారు. జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అమిలియో హాస్పిటల్ వైద్యుల బృందాన్ని శాలువ, మెమెంటోలతో జిల్లా ఎస్పీ సత్కరించారు.ఈకార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ , కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, హోంగార్డు డిఎస్పీ ప్రసాద్, పోలీసు వేల్ఫేర్ హాస్పిటల్ డాక్టర్ స్రవంతి , అమిలియో హాస్పిటల్ డాక్టర్లు, హోంగార్డు ఆర్ ఐ పోతలరాజు , జావేద్, నారాయణ, ఆర్ ఎస్సైలు , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవిలో జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

**చేతిపంపులు, రక్షిత నీటి పథకాలు, పైప్లైన్ల లీకేజీలు తదితర నీటి సరఫరా వనరులకు డిసెంబర్ 20 వ తేదీ లోపు అవసరమైన మరమ్మతులను చేయాలి**
**సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లు,మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను పూర్తిస్థాయిలో నింపాలి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



కర్నూలు, డిసెంబర్ 05 (శ్రీచక్ర): వేసవిలో జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య రాకూడదని, అందుకనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం ఇరిగేషన్, హంద్రీనీవా ఎస్ ఈ లు, మున్సిపల్ కమిషనర్లు, డిపిఓ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో తాగునీటి అంశంపై జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సరఫరాకు సంబంధించి ఏమైనా మరమ్మతులు ఉంటే, ఇప్పుడే పూర్తి చేస్తే వేసవిలో నీటి సమస్య ఉండదని, ఆ మేరకు అధికారులందరూ తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చేతి పంపులు, పైప్ లైన్ ల మరమ్మతులు, బోర్ల డీపెనింగ్, పవర్ సప్లై, తదితర నీటి పథకాల మరమ్మత్తులు ఏమైనా ఉంటే డిసెంబర్ 20 తేదీలోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు, మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను పూర్తిగా నింపాలని కలెక్టర్ ఇరిగేషన్ ఎస్ ఈ ని ఆదేశించారు. గ్రామపంచాయతీలో నీటి పథకాలకు సంబంధించి చిన్న చిన్న మరమ్మతులు ఉంటే పంచాయతీ నిధుల నుండి చేయించాలని డిపిఓ ను ఆదేశించారు.. ఎక్కువ నిధులు అవసరమైన వాటికి, ఎస్టిమేట్స్ తో తనకు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ సూచించారు. అలాగే కర్నూలు కార్పొరేషన్,ఆదోని, ఎమ్మిగనూరు, గూడూరు మున్సిపాలిటీల్లో కూడా సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లో నీరు నింపడం, పైప్లైన్ లీకేజీలు, బోర్లు, ఇతర మరమ్మతుల పనులను చేయించాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. గ్రామాల్లో రక్షిత మంచినీటి పథకాలు, ఇతర నీటి సరఫరా కు సంబంధించిన మరమ్మతు లను డిపివో తో సమన్వయం చేసుకుని, ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా ముందుగానే జాగ్రత్త పడాలని గ్రామీణ నీటి సరఫరా ఎస్ ఈ ని ఆదేశించారు. గ్రామాల్లో నీటి పథకాల నిర్వహణను సక్రమంగా చేయాలని, ఒక ప్రాంతానికి ఎక్కువ, ఒక ప్రాంతానికి తక్కువ నీరు ఇవ్వకుండా, ఎంత నీరు అవసరమో, అంతే వదిలేలా క్రింది స్థాయి సిబ్బంది కి ఆదేశాలు జారీచేయాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ ని ఆదేశించారు. అలాగే సుంకేసుల రిజర్వాయర్ మరమ్మత్తులు, దూదే కొండ వద్ద హంద్రీ నీవా ప్రధాన కాలువ గట్టు మట్టి కోత గురించి కలెక్టర్ ఇరిగేషన్ ఎస్ ఈ, హంద్రీ నీవా ఎస్ ఈ లతో ఆరా తీశారు.. మరమ్మతుల పనులు త్వరితగతిన పూర్తి కావాలని, ఎక్కడైనా కొంత మొత్తంతో పూర్తి చేయగలమని అనుకుంటే, తగిన ప్రతిపాదనలు తనకు పంపాలని కలెక్టర్ ఎస్ ఈ లకు సూచించారు. సమస్య ఏర్పడినపుడు ఇలా చేసి ఉంటే బాగుండు అనే పరిస్థితి రాకూడదని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. టెలి కాన్ఫరెన్స్ లో ఇరిగేషన్ ఎస్ ఈ బాలచంద్రారెడ్డి, హంద్రీనీవా ఎస్ ఈ పాండురంగయ్య, డిపిఓ భాస్కర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ మనోహర్, కర్నూల్ మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఆదోని, ఎమ్మిగనూరు, గూడూరు మున్సిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

**విద్య వల్ల గుర్తింపు, మంచి భవిష్యత్**
**కష్టపడి చదివి నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలి**
**జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్**





కర్నూలు, డిసెంబర్ 05 (శ్రీచక్ర): ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం గట్టిగా కృషి చేస్తోందనిజాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పేర్కొన్నారు. శుక్రవారం జాయింట్ కలెక్టర్ వెల్దుర్తి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల మధ్య మంచి బంధం ఏర్పరిచేందుకు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను నిర్వహించడం జరుగుతోందని తెలి పారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అధిక ప్రాధాన్యతను ఇస్తోందని తెలిపా రు. నేడు ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, ప్రతి విద్యార్థిపై ప్రభుత్వం రూ. 6 నుండి 8 వేల వరకు ఖర్చు చేస్తోందన్నారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో నే చదివి ఐఎఎస్ స్థాయికి ఎదిగానని, విద్యార్థులు తన లాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచిం చారు..విద్య వల్ల గుర్తింపు, మంచి భవిష్యత్ లభిస్తుందన్నారు.. ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఆ లక్ష్యం చేరేదాక కష్టపడి చదివితే, సాధ్యం కానిది ఏదీ లేదని జేసీ విద్యార్థినులను ప్రోత్సహించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు బాగాచదువుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. బాల్య వివాహాలు చేయకూడదని, ఆడపిల్లల్ని బాగా చదివించాలని జేసీ సూచించారు. తొలుత జేసీ పాఠశాల లో నీటి వసతి, టాయిలెట్ లు, వంట గది ని పరిశీలించారు. తరగతి గదులకు వెళ్ళి విద్యార్థులతో సంభాషించారు.. ప్రోగ్రెస్ కార్డు లను పరిశీలిం చారు. తల్లిదండ్రులతో ముచ్చటించారు. సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చంద్ర శేఖర్ వర్మ, ఎంపిడిఓ, హెడ్ మాస్టర్, విద్యా కమిటీ చైర్మన్ రాజేష్, మండల నాయకులు జ్ఞానేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తమ పిల్లలు విద్యాపరంగా ఉన్నత స్థానాల్లో ఉండేందుకు ఆత్మీయ సమ్మేళనాలు

**ఏపీఎస్డీసీఎల్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి**



డోన్, డిసెంబర్ 5 (శ్రీచక్ర): డోన్ పట్టణంలో జెడ్.పి హైస్కూల్ నందు మెగా పేరెంట్స్ – టీచర్స్ మీటింగ్ 3.0 తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ పిల్లలు విద్యాపరంగా, ప్రవర్తన పరంగా ఏ స్థాయిలో ఉన్నారో, సమాజ అంశాలపై ఎలాంటి అవగాహన కలిగి ఉన్నారో తల్లిదండ్రులు తెలుసుకునేందుకు విద్యార్థుల ప్రయోజనాల కోసం ఉపాధ్యాయుల నుంచి ఎలాంటి సహకారం కోరుకుంటున్నారో పరస్పరం తెలుసుకునేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. అదేవిధంగా రానున్న 10వ తరగతి పరిక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులు స్కూల్ మొదటి బహుమతి రూ.25,000/-, రెండవ బహుమతి రూ.15,000/-, మూడవ బహుమతి రూ.10,000/- అందజేయడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి గారు అన్నారు. ఈ కార్యక్రమంలో ×ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బెస్త సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున, పలువురు ముఖ్య నాయకులు,ఉన్నత అధికారుల, పేరెంట్స్ మరియు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా జెడ్.పి హైస్కూల్ తరుపున జాతీయ, రాష్ట్ర స్థాయిలో క్రీడల్లో రాణించి విద్యార్థులకు [redacted]



# హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు సేవలు అభినందనీయం :మాజీ రాజ్యసభ సభ్యులు వెంకటేష్





కర్నూలు, డిసెంబర్ 05 (శ్రీచక్ర): హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు వారు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందించదగ్గవని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. శుక్రవారం స్థానిక మౌర్య ఇన్ కాంప్లెక్స్ నందు ఉన్న హెచ్డిఎఫ్సి బ్యాంకు ఆవరణంలో బ్యాంకు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బ్లడ్ డొనేషన్ క్యాంపును ఆయన ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు స్థాపించిన అనతి కాలంలోనే బ్యాంకింగ్ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి ప్రజల మన్ననలు పొందిందన్నారు. తక్కువ వడ్డీ రేటుతో సులభంగా రుణాలు మంజూరు చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తుందన్నారు. సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా ఉన్నటువంటి 1200 బ్యాంకు బ్రాంచీలలో ఇటువంటి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇది అందరికీ సాధ్యమయ్యేది కాకపోయినప్పటికీ దాన్ని హెచ్డిఎఫ్సి బ్యాంక్ యాజమాన్యం, మరియు సిబ్బంది సుసాధ్యం చేసి చూపించారన్నారు. ఇప్పటికే 50 లక్షల పైగా ఖాతాదారులు ఉన్నటువంటి హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ మరింత అభివృద్ధి చెదడంతోపాటు ప్రజల కొరకు మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేయాలని కోరుకుంటున్నానని టీజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్డిఎఫ్సి బ్యాంక్ సిబ్బంది నున్న కుమార్, సతీష్, మహమ్మద్ గౌస్, విజయమోహన్ రెడ్డి, శశాంక్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులుతో పాటు తల్లిదండ్రులు బాధ్యత వహించాలి

మాట్లాడుతున్న షేక్.జలీల్ అహ్మద్,దారా.మస్తానయ్య,జి. శిరీషలు...,




కోట డిసెంబర్ 5 (శ్రీ చక్ర): ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు విషయంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు బాధ్యత వహించా లని స్థానిక విద్యాశాఖ అధికారులు ధారా.మస్తానయ్య జి. శిరీషలు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కోట లో ఉన్న జిల్లా బాలుర, బాలికల పాఠశాలలు, కొత్తపట్నం,ఊను గుంట పాలెం, తదితర గ్రామాల్లోని పాఠశాలలో మెగా పేరెంట్,టీచర్స్ ఆత్మీయ సమావేశంను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ పాల్గొని అధ్యాపకులు,తల్లిదండ్రులు ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి గురువులు ఎంతో బాధ్యతతో బోధన అందిస్తున్నారు,తమ బిడ్డల భవిష్యత్తును గూర్చి తెలుసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. గురుకులంలో చదివిన అనేకులు ఉన్నత శిఖరాలు అధిరోహించి ఉన్నారు,వారిని ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వం అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యాలను గురించి తల్లిదండ్రులకు మధుసూదన్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పలు సూచనలు,సలహాలను అందజేశారు. విద్యార్థులకు అతిథులు భోజనం వడ్డించడంతోపాటు ,వారితో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమం ఎంతొ ఆసక్తికరంగా,పండగ వాతావర ణంలా జరిగినది. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పై అవగాహన కల్పించేందుకు శనివారం భీమవరం పట్టణంలో త్రీ కే రన్ నిర్వహణ.. .. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం డిసెంబర్ 5శ్రీ చక్రభీమవరం పట్టణంలో ట్రాఫిక్ పై ప్రజలలో అవగాహన కల్పించేందుకు 3కె రన్ బివి రాజు సర్కిల్ నుండి రేపు శనివారం ఉదయం 6:30 గంటలకు ప్రారంభించడం జరుగుతుందని, అక్కడ నుండి జువ్వలపాలెంరోడ్ లోని ఏ.ఎస్.ఆర్ విగ్రహం వరకు కొనసాగుతుందన్నారు. త్రీకెరన్‌లో విద్యార్థిని, విద్యార్థులు, వాకర్స్ అసోసియేషన్, అథ్లెటిక్స్, జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు.

## రాయకుదురు జడ్పీ హైస్కూల్ నుంచి మాక్ అసెంబ్లీకి ఎమ్మెల్యేగా ఎంపికైన జోసి కి ఘన సన్మానం.





రాయకుదురు/ వీరవాసరం డిసెంబర్ 5 (శ్రీ చక్ర )రాయకుదురు హైస్కూల్ నుండి స్టూడెంట్ అసెంబ్లీ కి భీమవరం నియోజకవర్గం నుండి మాక్ అసెంబ్లీకి ఎమ్మెల్యే స్థానం లో స్టూడెంట్ ఎమ్మెల్యే గా ఎనిమిదవ తరగతి చదువుతున్నవై.జోసీ ఎంపికై అమరావతి అసెంబ్లీ కి వెళ్లడం జరిగింది. శుక్రవారం జోసిని గ్రామ సర్పంచ్ గెడ్డం భారతి భాస్కర రావు, ఎంపీటీసీ సభ్యులు కడలి నెహ్రూ, రాయ కూదురు సొసైటీ చైర్ పర్సన్ తోట బుజ్జి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు అడ్డాల శ్రీరామచంద్రమూర్తి, పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలియచేసి సత్కరించారు.

## కాజులూరు కాలేజీలో మెగా పేరెంట్స్ మీట్ విద్యార్థులకు పలు సూచనలు సలహాలు

కాజులూరు, డిసెంబర్ 5 (శ్రీచక్ర)ప్రభుత్వ జూనియర్ కళాశాల, కాజులూరులో ప్రభుత్వ సూచనలు మేరకు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులు ఆత్మీయ సమావేశం ఒక ఉత్సవంలా కొనసాగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్, మాజీ ఎపిపి యాళ్ళ కృష్ణారావు, కాజులూరు సొసైటీ అధ్యక్షులు కేరళ వెంకటరమణ,బి. జె. పి. నాయకులు దూడల శంకర నారాయణ, జనసేన చోడిశెట్టి శ్రీను, టి.డి.పి నాయకులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు . కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల కోసం వేలాది కోట్ల రూపాయలు పలు పథకాలు ద్వారా ఖర్చుపెడుతుందని తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రోత్సాహించాలని అన్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లలను కళాశాలనకు సక్రమంగా పంపిస్తామని ప్రతిజ్ఞ చేసారు.

# నా కూతురుకు పెళ్లి ఉంది నా దగ్గర తీసుకున్న 7 లక్షల రూపాయలు అప్పు తీర్చండి అంటూ బాధితురాలు ఆందోళన,






పెద్దకడబూరు, డిసెంబర్ , 5 (శ్రీ చక్ర):- కర్నూలు జిల్లా వేముగోడు గ్రామానికి చెందిన కమ్మరి భాగ్యమ్మ నా కూతురు పెళ్లి ఉంది అప్పు తీర్చండి అని పలుమార్లు పెద్దకడబూరు గ్రామానికి చెందిన లలితమ్మ, అనురాధాలపై ప్రతి ఒక్కచోట ఫిర్యాదు చేసిన కూడా వారు నేను ఇచ్చిన డబ్బులను 7 లక్షల రూపాయలను ప్రామిసరీ నోటు మీద డబ్బులు తీసుకున్నట్టు రాసిచ్చిన కూడా వారు నాకు ఇప్పటివరకు ఏ ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా నీవు దిక్కున చోట చెప్పుకో మేము నీకు రూపాయి ఇచ్చేది లేదంటూ తెగేసి చెప్పడంపై బాధిత మహిళ కమ్మరి భాగ్యమ్మ కర్నూల్ కలెక్టర్ కార్యాలయం చుట్టూ, ఎస్పీ కార్యాలయం చుట్టూ తిరిగిన నాకు ఫలితం కల్పించడం లేదంటూ బాధితమైన తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నది. నేను పెళ్లి కోసం దాచుకున్న 7 లక్షల రూపాయల డబ్బులను ఏదో మన వాళ్ళని చెప్పి నమ్మి ఇస్తే నాకు పూర్తిగా పెట్టారని, ఇప్పుడేమో నా కూతురు పెళ్లి ఉంది నా డబ్బులు నాకు తిరిగి ఇవ్వండి అని వేడుకున్న కూడా నీకు ఒక్క రూపాయి కూడా ఇచ్చేది లేదంటూ తెగేసి చెప్తున్నారని బాధిత మహిళా కమ్మరి భాగ్యమ్మ తెలిపారు. ఎక్కడ వెళ్లిన ఏ అధికారి దగ్గరికి వెళ్లినా కూడా నాకు న్యాయం జరగడం లేదంటూ బాధిత మహిళ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నన్ను డబ్బు విషయంలో మోసం చేసిన పెద్దకడబూరు గ్రామానికి చెందిన వడ్ల లలితమ్మ, అనురాధలపై చర్యలు తీసుకొని తనకు పూర్తిగా న్యాయం చేయాలని బాధిత మహిళ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ కూతురు పెళ్లి కోసం దాచుకున్న డబ్బులను నమ్మించి దాదాపు ఏడు లక్షల రూపాయలను తీసుకుని నాకు డబ్బులు ఇవ్వకుండా ఎగరవేయడానికి ప్రయత్నిస్తున్నారని తీవ్రంగా ఆరోపిస్తున్నారు. 2024 జులై 1వ తేది ప్రామిసరి నోటు ద్వారా పెద్దకడబూరు గ్రామానికి చెందిన వడ్ల లలితమ్మకు 5 లక్షల రూపాయలను తీసుకోవడం జరిగిందని,అలాగే లలితమ్మ చెల్లెలు వడ్ల అనురాధకు ఒక లక్ష రూపాయలను ఫోన్ పే ద్వారా తీసుకోవడం జరిగిందని అలాగే మహేష్ ఆచారి 1 లక్ష 80 వేల రూపాయలు తీసుకోవడం జరిగిందనిపేర్కొన్నారు. తన వద్ద తీసుకొన్న డబ్బులకు ఆధారాలు కూడా ఉన్నాయని తెలిపారు. తమకు పోలీసులే న్యాయం చేయాలని బాధిత మహిళ భాగ్యమ్మ కోరుతున్నారు. తమ కూతురు సాయి చదువుల కోసం అలాగే పెళ్లి కోసం దాచుకొన్నా డబ్బులని నా డబ్బులు నాకూ తిరిగి ఇవ్వాలని బాధిత మహిళ వడ్ల లలితమ్మను పదే పదే అడగటంతో బెదిరింపులకు గురిచేస్తూ ఎగవేతకు పాల్పడుతున్నారని తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వడ్ల మహేష్ ఆచారి అవసరాల నిమిత్తం తన వద్ద తీసుకొన్న డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగితే నా దగ్గర ఏమీ లేవు డబ్బులు ఇవ్వడానికి అంటూ నీవు ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకోపో అంటున్నాడని బాధిత మహిళా కమ్మరి భాగ్యమ్మ విలేకరులకు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తమకు జరిగిన అన్యాయానికి న్యాయం చేసి నా కూతురు పెళ్లి కోసం దాచుకున్న డబ్బులను తిరిగి ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని బాధిత మహిళ వేముగోడు గ్రామానికి చెందిన కమ్మరి భాగ్యమ్మ జిల్లా ఉన్నతాధికారులను కోరుతున్నారు.

# పాఠశాలల అభివృద్ధి ప్రభుత్వం చొరవ తీసుకోవాలి

**-తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది**
**-రూ 1.20 లక్షల ఎంపీపీ నిధులతో ఏర్పాటు చేసిన బోరును ప్రారంభించిన ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి**






మంత్రాలయం డిసెంబర్ 5,(శ్రీచక్ర) :రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాఠశాల ల అభివృద్ధి కి చొరవ తీసుకొవాలని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి మీడియా ద్వారా కోరారు. శుక్రవారం మంత్రాలయం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన తల్లి తండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి స్పెషల్ కలెక్టర్ అనురాధ తో పాటు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా విద్యార్థుల గౌరవ వందనం తో స్వాగతం పలకగా అనంతరం పక్కనే ఏర్పాటు చేసిన స్టాల్ లను పరిశీలించి, విద్యార్థులను అభినందించారు. రాఘవేంద్ర స్వామి చిత్రపటం కు పూలమాలలు వేసి నమస్కారించారు. వేదిక పై ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డికి మండల విద్యాధికారి మోహినుద్దీన్, ఇన్ చార్జ్ ప్రధానోపాధ్యాయులు వీరోభా శాలువ కప్పి, పూలమాలలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అధ్వానంగా ఉండేదని శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామి వారి ఆశీస్సులతో స్థలం కేటాయించడంతో ఇక్కడ అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన నాడు-నేడు పథకం కింద నూతన పాఠశాల భవనం నిర్మాణం చేపట్టడం జరిగింది. అంతే కాకుండా తాగునీటి సమస్య ఉందని పలువురు విద్యార్థులు మా దృష్టికి తీసుకుని రావడంతో రూ 1. 20 లక్షల వ్యయంతో ఎంపీపీ వై. గిరీజమ్మ అమ్మ నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన బోరును ప్రారంభించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ఎప్పుడైన రాజకీయాలకు అతీతంగా తమ వంతు కృషి సహకారంతో పాటు అభివృద్ధి కి ముందుంటామని వివరించారు. అదే విధంగా ఇదే పాఠశాల లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినిలు రాధమ్మ సెపాక్ తక్రా రాజస్థాన్ , అఖిల గట్కా (కర్ర యుద్ధం) పంజాబ్ లో జరిగే జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడం ఎంతో అభినందనీయమని, విద్యార్థినిలకు శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఐ రామంజులు, వైస్సార్సీపీ మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి, మండల ఇన్ చార్జ్ సి. వి. విశ్వనాథ్ రెడ్డి, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, ఉప సర్పంచ్ హోటల్ పరమేష్ స్వామి, ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం విద్యకు పెద్దపీట






పెనమలూరు, డిసెంబర్ 5 (శ్రీచక్ర): యనమలకుదురులోని జిల్లా పరిషత్ హై స్కూల్లో తల్లితండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో స్కూలు హెచ్ ఎం కే. శిరీష,రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరాం ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు అనేక రకాల వసతులు, సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పిల్లల చదువులు వారిగా అందుతున్న వసతులు పై ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారని, పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా నారా లోకేష్ ఉపేక్షించరు అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో కూటమి ప్రభుత్వం నెల వారి కార్యక్రమాల అకాడమిక్ క్యాలెండర్, అందమైన రంగులతో పాఠ్యపుస్తకాలు, ఆకర్షనీయంగా నాణ్యమైన అసైన్మెంట్ బుక్స్,హోలిస్ స్టిక్ ప్రోగ్రెస్ కార్డు, ఫుల్ యూనిఫామ్, నైతిక విలువలు విద్య, ఆడపిల్లలకు కరాటే నేర్పించడం, రోజువారి టాయిలెట్ క్లీన్ చేయడానికి కెమికల్స్ వాడటం, లైబ్రరీ బుక్స్, స్పోర్ట్స్ కిట్స్, విద్యా శక్తి ద్వారా అదనపు బోధన, మాక్ అసెంబ్లీ,స్వేచ్ఛా ప్రోగ్రాం ద్వారా ఆడపిల్లలకు సానిటరీ నాప్కిన్సు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా పిల్లలకు రుచికరమైన ఆహారం,ఐరన్ టాబ్లెట్స్, మనబడి మన భవిష్యత్తు పథకం ద్వారా పాఠశాల అవసరాలు,డిసెంబర్ 6 నుండి ఎస్.ఎస్.సి విద్యార్థులకు యాక్షన్ ప్లాన్,తల్లికి వందనం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు,ఎస్ ఎస్ సి విద్యార్థులకు షిన్నింగ్ స్టార్స్,రైజింగ్ స్టార్స్ గా స్టడీ మెటీరియల్స్ ఇలాగ ఎన్నో రకాల కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం చేపడుతుందన్నారు. పిల్లలు బాగా చదువుకుని, అభివృద్ధి చెందాలని లక్ష్యంతో నారా లోకేష్ గారి పని చేస్తున్నారని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, మంత్రి నారా లోకేష్ గారు ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా స్థానిక కూటమి నాయకులు అందుబాటులో ఉంటారని, పిల్లల తల్లిదండ్రులు అధైర్య పడనవసరం లేదన్నారు. పిల్లల తల్లితండ్రులు కూడా ఈ విషయాలు దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిహెచ్ శేషు, బలగం కొండా, సజ్జ ఏడుకొండలు, ఏసురత్నం, డి నిలిమా,ఎన్. జోజయ్య,ఎస్ ఎం సి చైర్మన్ కె.దేవి,టీచర్ ఎస్.బదిరినారాయన,డి.నీలిమ మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సిఐ కాళీచరణ్ కు ఘన సన్మానం

భీమవరం డిసెంబర్ 5,(శ్రీ చక్ర)భీమవరం, టూ టౌన్ లో జరిగిన సైబర్ క్రైమ్ కేసును ఛేదించి, తక్కువ రోజుల్లో నేరస్తులను అరెస్టులు చేసి, నగదు రికవరీ చేసిన పశ్చిమగోదావరి జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీమ్ అస్మి నేతృత్వంలో కంబోడియా గ్యాంగ్ ను పట్టుకోవడంలో కీలకపాత్ర వహించిన భీమవరం, టూ టౌన్ సి.ఐ. కాళీచరణ్ కు విజ్ఞాన వేదిక, మరియు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో భీమవరం ఆర్యవైశ్య యువజన సంఘం భవనంలో అభినందన సత్కార కార్యక్రమం నిర్వహించారు. సభకు ఆర్యవైశ్య వర్తక సంఘం భవనం కార్యదర్శి తటవర్తి బదరీ నారాయణ అధ్యక్షత వహించగా, వేదికపై ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు మండ విజయభాస్కర్, మానవతా సంస్థ చైర్మన్ బుద్ధరాజు వెంకటపతి రాజు, హౌసింగ్ బోర్డ్ పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవస్థానం అధ్యక్షులు కంతేటి వెంకటరాజు, చిన్మయ మిషన్ అధ్యక్షులు మడిపల్లి చంద్రశేఖర్, న్యూ ఆంధ్ర బాడీ బిల్డర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ ఖాసిం, చాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షులు తుమ్మలపల్లి శివ, లైన్స్ క్లబ్ అధ్యక్షులు బొండా రాంబాబు, ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు ఎన్ .రూపవాణిలు మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో సైబర్ నేరాల పేరిట అన్ని వర్గాల వారు అనేక రకాలుగా మోసాల బారిన పడి పెద్ద మొత్తంలో డబ్బు పోగొట్టుకుంటున్నారని, జిల్లాలో మొట్టమొదటిగా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి నేతృత్వంలో టూ టౌన్ లో జరిగిన సైబర్ క్రైమ్ కేసును ఛేదించడంలో కీలకపాత్ర వహించిన సి.ఐ. కాళీ చరణ్ మరియు ఈ ఆపరేషన్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరు అభినందనీయులని అన్నారు. కార్యక్రమం నిర్వాహకులు అల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ మన ప్రాంతంలో జరిగిన అనేక కేసులను ఛేదించడంలో ఛాలెంజ్ గా ముందుకు సాగుతున్న కాళీ చరణ్ ను స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో సత్కరించామని, వారితోపాటు ఈ ఆపరేషన్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్నింగ్ కాఫీ క్లబ్ సభ్యులు భట్టిప్రోలు శ్రీనివాసరావు మానవతా సంస్థ కో- చైర్మన్ కారుమూరి నరసింహమూర్తి, బాబుశివాజీ వర్మ, అన్నదాత చలపతి,సుంకర కేశవ్ ,సంగడిబుజ్జి బాడీ బిల్డర్ షేక్ మున్నా, మల్లు వలస రాము పాల్గొన్నారు.



శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
శనివారం డిసెంబర్ 06 2025

## మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలేస్కూల్ నందు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం



మార్కాపురం డిసెంబర్ 5 శ్రీ చక్ర మార్కాపురం మండలంలోని రాయవరం గ్రామంలో గల మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ పాఠశాల నందు శుక్రవారం ఉదయం మెగా పిల్లల తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్నిస్థానికప్రధానోపాధ్యాయురాలు ఎస్ సునీత అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రకాశం జిల్లా ప్రకాశం జిల్లా డి ఎం హెచ్ పి నుండి ఎస్ ఏడుకొండలు సైక్రియాటిస్ట్ బి అనిల్ సైకాలజికల్ సోషల్ వర్కర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మానసిక సమస్యల నుండి ఎలా బయటపడాలో తగిన సలహాలు సూచనలు విద్యార్థులకు తెలిపారు రానున్న పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ప్రధాన ఉపాధ్యాయురాలు విద్యార్థులను కోరారు

## మిట్టమీదిపల్లి మోడల్ స్కూల్లో ఘనంగా జరిగిన మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్



మార్కాపురం డిసెంబర్ 5 శ్రీ చక్ర మార్కాపురం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలల్లో జరిపే పి టి ఎం ( పేరెంట్స్ టీచర్ మీటింగ్ ) కార్యక్రమానికి విశేష స్పందన వచ్చింది. ఎక్కువ సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు హాజరు అయ్యారు. ఉపాధ్యాయులతో పరస్పర చర్చ ద్వారా తమపిల్లల సామర్థ్యలను అడిగి తెలుసుకున్నారు. ఊరి పెద్దలుగా నర్సరెడ్డి,లక్ష్మీరెడ్డి, పరమేష్ రెడ్డి హాజరుకాగ, ప్రభుత్వ అధికారి హోదాలో తిప్పాయిపాలెం పీ హెచ్ సి డాక్టర్ రోహిత్ నాయక్ గారు, వాఓఅ చైర్మెన్ సుబ్బారెడ్డి తదితరులు అతిధిలుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రూపొందించిన ఆర్ట్ ఉ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ అందరిని ఆకట్టుకొన్నది. పాఠశాలలో ఏర్పాటు చేసిన పుస్తకప్రదర్శన చాలా బాగుంది. విద్యార్థులు ప్రదర్శించిన పాటలు, పద్యాలు, డాన్స్ అందరిని అలరించాయి.

## ప్రముఖ పారిశ్రామికవేత్త గంగా ప్రసాద్,గూడూరు ఎమ్మెల్యే పాశం. సునీల్ కుమార్ సహకారాలతో...,పలు కుటుంబాలకు ఆహార పొట్లాలు పంపిణీ...,

కోట డిసెంబర్ 5 (శ్రీ చక్ర): ద్విత్వా తుఫాన్ నేపథ్యంలో వర్షం వల్ల నివాస గృహాల్లో నీరు చేరడంతో నిత్య అవసరాలు తీర్చుకోలేక ఇబ్బందులు ఎదుర్కొన్న పలు కుటుంబాలకు ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి.గంగా ప్రసాద్,గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం.సునీల్ కుమార్ సహాయ సహకారాలతో కోట మండలంలోని పలు కుటుంబాలకు ఆహార పొట్లాలను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామిక వేత్త కొండేపాటి.గంగా ప్రసాద్ ఆధ్వర్యంలో వరద ప్రభావిత ప్రాంతాలలో వర్షాలు సైతం లెక్కచేయకుండా కోట మండలంలోని నెల్లూరు పల్లి, కొత్తపాలెం,శ్యామసుందర పురం,నారుమెట్ట గిరిజన కాలనీ, కోటమ్మ గుడి కాలనీ,శ్రీ లక్ష్మమ్మ గిరిజన కాలనీ,వెంకన్నపాలెం, గూడలి,దక్షిణ పాలెం,కొండమిట్ట, ప్రకాశం కాలనీ గ్రామాలలో గత రెండు రోజుల నుండి పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ఆహార పొట్లాలను టిడిపి నాయకులు తిరుపతి పార్లమెంట్ మైనార్టీ నాయకులు షేక్.జలీల్ అహ్మద్, నెల్లూరు మోహన్ రెడ్డి,పల్లె మల్లు. వెంకటకృష్ణారెడ్డి,బందెల. రఘురామయ్య,కోకర్ల మధు యాదవ్,నాగార్జున్,పవన్ ల చేతుల మీదగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్ఎన్ఆర్ నిర్మాణ్ సంస్థ యాజమాన్యం,తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.







# ఘనంగాతల్లిదండ్రుల.ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం

### ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో





మార్కాపురం డిసెంబర్ 5 శ్రీ చక్రమార్కాపురం జిల్లా పరిషత్బాలుర ఉన్నతపాఠశాలప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి , మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి మరియు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తంగిరాల నాగ జగన్నాథ్ విశిష్ట అతిథులుగా మెగా పి.టి.ఎం 3.0 ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమంలో గౌరవ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారి ఆలోచనల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థుల పట్ల ప్రభుత్వానికి గల అంకిత భావం, దానికి అనుగుణంగా వారి అభివృద్ధికి తీసుకునే నిర్ణయాల గురించి తెలియజేస్తూ, విద్యార్థులు చదువులో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారుసబ్ కలెక్టర్ శివరామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువలు కలిగిన విద్యను అభ్యసించి, తద్వారా ఉన్నతంగా చదివి తల్లిదండ్రులకు,పాఠశాలకు, ఉపాధ్యాయులకి మంచి పేరు తీసుకురావాలని అభిలాషించారు. నాగ జగన్నాథ్ మాట్లాడుతూ తల్లిదండ్రుల పట్ల గౌరవభావంతో మెలగాలని, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, చక్కటి విద్యను బోధించిన గురువులకు,పాఠశాలకు ఋణం తీర్చుకోవడానికి కేవలం చదువు ఒక్కటే మార్గమని, విద్యార్థులు మార్చిలో జరగబోవు 10వ తరగతి ఫలితాలలో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారుఅనంతరం గౌరవ అతిథుల చేతుల మీదుగా కబడ్డీ ఆటలో జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులకుబూట్లుబహుకరించారు. తదుపరి రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనపరిచినఆటగాళ్లకిబహుమతులను ప్రధానం చేయడం జరిగింది..తల్లిదండ్రులు తమ విద్యార్థుల పట్ల శ్రద్ధ తీసుకొని పాఠశాలకు ప్రతిరోజు హాజరయ్యేలా వారిపై ప్రత్యేక శ్రద్ధ కనిపరిచితే, వారిని చక్కగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయుడి పై ఉంటుందని ఇందుకు పాఠశాల ఉపాధ్యాయులుగా తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని, తల్లిదండ్రులు సహకరించాలని, విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి, వారి అభ్యసన సామర్థ్యాలను అంచనా వేయడానికి ఇలాంటి సమావేశాల ఆవశ్యకత ఎంతో ఉందని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రాందాస్ నాయక్,తాళ్ళపల్లి సత్యనారాయణ..తడికమల్ల బాలుడు.. పాఠశాల కమిటీ చైర్మన్ మంకు ఏడు కొండలు, వైస్ చైర్మన్ యస్.కె ముంతాజ్ బేగ్, కమిటీ సభ్యులు...పాఠశాలఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు పాఠశాల యన్.సి.సి మరియు స్పోర్ట్స్ విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# ఉత్సవంలా ప్రతి పాఠశాలలో మెగా పేరెంట్స్ మీట్

**దురలవాట్లకు విద్యార్థులు దూరంగా ఉండాలి**
**పెనుమళ్ళ సొసైటీ అధ్యక్షులు కొల్లు వెంకటేశ్వరరావు**
**మెగా పేరెంట్స్ సమావేశంలో పలుచోట్ల విద్యార్థులకు హితవు**





రామచంద్రపురం/ కాజులూరు , డిసెంబర్ 5( శ్రీ చక్ర)ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం రామచంద్రపురం నియోజకవర్గంలో ప్రతి విద్యాలయంలో చేపట్టిన పేరెంట్స్ మీట్ ఆయాచోట్ల ఒక ఉత్సవంలా కొనసాగింది. దీంతో విద్యార్థులతో పాటు, వారి తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో రావడంతో ఆయాచోట్ల జరిగిన సమావేశాల్లో ఒక ప్రత్యేకత సంతరించుకుంది. ముఖ్యంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ,పాఠశాల ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు తమ తమ అభిప్రాయాలను తెలియపరచడంతోపాటు విద్యార్థులకు వారు చేసిన పలు సూచనలు సలహాలు విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని కలిగించింది. అలాగే సమావేశాలకు హాజరైన ప్రజాప్రతినిధులు మాట్లాడాఊ కాజులూరు మండలం ఐతపుడి జిల్లా పరిషత్ హై స్కూల్లో జరిగిన పేరెంట్స్ మీట్ పెనుమల సొసైటీ అధ్యక్షులు కొల్లు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు సెల్ఫోన్లకు దూరంగా ఉండాలని, వీటిని అరికట్టే క్రమంలో ఇంటి వద్ద తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చిన తర్వాత ఉపాధ్యాయులు, విద్యార్థుల పట్ల ఒక కన్నేసి ఉంచాలని సూచనలు సలహాలు ఇచ్చారు. అలాగే తల్లిదండ్రులు కూడా విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని టీవీ సీరియల్ దూరంగా ఉండి ఆయా సమయంలో టీవీలను ఆఫ్ చేసి విద్యార్థులు భవిష్యత్తుకు సహకరించాలని కోరారు.అలాగే విద్యార్థులకు చదువుతోపాటు విలువలు ముఖ్యమని, వారి ప్రవర్తన పై ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. చిన్ననాటి నుండే విద్యార్థులు విలువలతో ప్రణాళిక బద్ధంగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. నేటి ఆధునిక సమాజంలో విద్యార్థులు సోషల్ మీడియా, చెడు సహవాసాలు ద్వారా పెడ దారి పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రవర్తనపై స్కూల్లో ఉపాధ్యాయులు, ఇంట్లో తల్లిదండ్రులు నిత్యం గమనిస్తూ ఉండాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో బృహత్ సమావేశాలు నిర్వహించేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. చదువు ద్వారానే ఉన్నత స్థానాలకు ఎదగగలం అనే జీవిత సత్యాన్ని గుర్తించి విద్యార్థులు చక్కగా చదువుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్య వ్యవస్థలో పలు సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. మెగా పేరెంట్స్ సమావేశాల ద్వారా ఉపాధ్యాయులు, విద్యార్థులు మధ్య సమన్వయం పెరిగి మంచి ఫలితాల సాధనకు దోహదపడతాయన్నారు. తదితరులు పాల్గొన్నారు. ఐతపూడి హైస్కూల్లో విద్యా కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి సత్యనారాయణ, హెచ్ఎం పద్మావతి, పిడి జగదీష్, మాజీ ఎంపిటిసి పెద్దరెడ్డి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రాయపరెడ్డి రామకృష్ణ,టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు సొదాల వీరన్న, శ్రీనుబాబు, గంగాధర్, సత్తిరాజు, వీరభద్రరావు విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు దురలవాట్లకు దూరంగా ఉండాలి

**మెగా పేరెంట్స్ సమావేశంలో ఆర్డీవో అఖిల, మంత్రి తండ్రి సత్యం**





రామచంద్రపురం, డిసెంబర్ 5 (శ్రీచక్ర)విద్యార్థులకు చదువుతోపాటు విలువలు ముఖ్యమని, వారి ప్రవర్తన పై ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల, మంత్రి తండ్రి సత్యం పేర్కొన్నారు. రామచంద్రపురంలోని శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జాతీయోన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల హైస్కూల్, మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ స్కూల్లోనూ శుక్రవారం జరిగిన ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో ఇరువురు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్డీవో అఖిల మాట్లాడుతూ చిన్ననాటి నుండే విద్యార్థులు విలువలతో ప్రణాళిక బద్ధంగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. ఉపాధ్యాయులకు తల్లిదండ్రులు కూడా పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో విద్యార్థులు సోషల్ మీడియా, చెడు సహవాసాలు ద్వారా పెడ దారి పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రవర్తనపై స్కూల్లో ఉపాధ్యాయులు, ఇంట్లో తల్లిదండ్రులు నిత్యం గమనిస్తూ ఉండాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో బృహత్ సమావేశాలు నిర్వహించేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. చదువు ద్వారానే ఉన్నత స్థానాలకు ఎదగగలం అనే జీవిత సత్యాన్ని గుర్తించి విద్యార్థులు చక్కగా చదువుకోవాలన్నారు. జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్య వ్యవస్థలో పలు సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. ఎస్ కే పి పి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాల మేరకు విద్యాసంస్థల్లో నిబంధనలు కఠిన తరం చేసి విద్యార్థుల ప్రవర్తన పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి లు మాట్లాడుతూ మెగా పేరెంట్స్ సమావేశాల ద్వారా ఉపాధ్యాయులు, విద్యార్థులు మధ్య సమన్వయం పెరిగి మంచి ఫలితాల సాధనకు దోహదపడతాయన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల సూచనలు, సలహాలు తీసుకోవటం ద్వారా పాఠశాలలు మరింత అభివృద్ధి చెందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ టి. వీర్రాఘవరెడ్డి, ఐ సి డి ఎస్ సిడిపిఓ వివి వరహాలక్ష్మి, మాజీ మున్సిపల్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, మేడిశెట్టి శేషారావు, చందమామ వాసు, కంచుమర్తి బాబురావు, గొల్లపల్లి కృష్ణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగ శ్రీనివాస్ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పొలంబడి ద్వారా ఖర్చులు ఆదా

### తర్లంపూడి పొలంబడిలో ఏఓ అశోక్

కాజులూరు, డిసెంబర్ 5( శ్రీచక్ర) గ్రామల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ అధికారులుచే నిర్వహిస్తున్న పొలంబడి క్షేత్ర దినోత్సవలో ప్రతీ రైతూ అధికారులు సూచించినట్లు నిబంధనలు పాటిస్తే ఖర్చులు తగ్గి సొమ్మును ఆదా చేసుకోవచ్చునని కాజులూరు మండల వ్యవసాయ అధికారి వి అశోక్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం కాజులూరు మండలం తర్లంపూడి గ్రామంలో రైతులతో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు .14 వారాలు పాటు ప్రతి గురువారం నిర్వహించిన మేలైన యాజమాన్య పద్ధతులు పొలంబడి కార్యక్రమం ముగింపులో భాగంగా మండల వ్యవసాయ అధికారి అశోక్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు తమ స్పందన తెలియజేస్తూ పొలంబడి ద్వారా ఎరువులు మరియు పురుగుమందులు ఖర్చులు సుమారు ఎకరాకు 5000 నుండి 6000 రూపాయల వరకు పెట్టుబడి ఆదా అయిందని, అలాగే పొలంబడి యొక్క విశిష్టతను మరియు ముఖ్య ఉద్దేశాన్ని రైతులే స్వయంగా వివరించారు. ఇటువంటి విస్తరణ కార్యక్రమం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు మారుతున్న ఆహారపు అలవాట్లు అనుసరించి రైతులు కూడా వ్యవసాయంలో ఎరువులు మరియు పురుగు మందుల వాడకం తగ్గించి వ్యవసాయం చేయాలని వ్యవసాయ అధికారి వి. అశోక్ సూచించారు.ఈ కార్యక్రమంలో టి.మామిడాడ ఎంపీటీసి గొల్లపల్లి సింహాద్రి,ఏ ఈ ఓ లు ప్రశాంత్, శ్రీనివాస్ వర్మ, రైతులు వీరబోయిన వెంకట్రావు, పెంకే అప్పారావు, కొండమూరి భద్ర రావు, కొండమూరి నరేష్ వ్యవసాయ అసిస్టెంట్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# పసందైన ఫల రసాలు



అసలే ఎండాకాలం. శరీరం తొందరగా డీహైడ్రేట్ అవుతుంది. మరి ఆరోగ్యం బాగుండాలంటే నీళ్లు ఎక్కువగా తాగడమేకాదు.. ఖనిజ లవణాలు అధికంగా ఉండే జ్యూస్‌లనూ తీసుకోవాలి. ఎప్పుడూ ఒకేలాంటి జ్యూస్‌లు తీసుకుంటే ఎలా? ఒక్కో పండులో ఒక్కో ప్రత్యేకమైన పోషకాలు ఉంటాయి. అన్నిరకాల పండ్లతో జ్యూస్‌లు తీసుకుంటే శరీరానికి శక్తి అందుతుంది. అందుకే మీకోసం కొన్ని వెరైటీ జ్యూస్‌లు ఎలా తయారుచేయాలో చూద్దాం..!

ద్రాక్షతో.. కావాల్సిన పదార్థాలు : ద్రాక్ష – కిలో తయారుచేసే విధానం : ద్రాక్షని గుత్తుల నుంచి వేరు చేసుకుని శుభ్రంగా కడిగి, పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఒక గిన్నె తీసుకుని అందులో ద్రాక్షని వేసుకుని మీడియం మంటపై పావుగంటసేపు ఉడికించుకోవాలి. ఇలా ఉడికేటప్పుడు గరిటెతో తిప్పుతూ.. మధ్య మధ్యలో ద్రాక్షని గట్టిగా ఒత్తుతూ ఉడకబెట్టుకోవాలి. ఇలా గట్టిగా ఒత్తితే అవి విత్తనాల నుంచి వేరయి పోయి జ్యూస్‌లా అవుతుంది. అలా ఉడికిన ద్రాక్షని జ్యూస్ వడకట్టే దానితో వేరే గిన్నెలోకి వడకట్టు కోవాలి. అంతే ద్రాక్ష జ్యూస్ రెడీ. ఇలా చేసిన ద్రాక్ష జ్యూస్‌ని కొన్ని గంటలపాటు తాజాగా ఉంటుంది. ఒకవేళ నైట్ చేసుకున్నా తెల్లారేదాకా ఉంటుంది. దీనిలో కొద్దిగా నీళ్లు కలుపుకుని తాగొచ్చు. లేదా నీళ్లు, తేనెగానీ, పంచదారగానీ కలుపుకుని తాగొచ్చు. పుచ్చకాయతో.. కావల్సిన పదార్థాలు : పుచ్చకాయ – ఒకటి (మీడియం సైజ్), అల్లం రసం – అర టేబుల్ స్పూను, నిమ్మరసం – టేబుల్‌స్పూను, తాజా పుదీనా ఆకులు – రెండు లేదా మూడు, తేనె – రెండు టేబుల్ స్పూన్లు, ఉప్పు – చిటికెడు, ఐస్ క్యూబ్స్ – కొద్దిగా. తయారుచేసే విధానం : పుచ్చకాయను శుభ్రంగా కడిగి, ఎర్రటి భాగాన్ని ముక్కలుగా కోసుకుని, వాటిని మిక్సీజార్‌లో వేసి, కొన్ని ఐస్‌క్యూబ్స్ వేసుకోవాలి. అలాగే నిమ్మరసం, అల్లం రసం, ఉప్పు, తేనె అన్నింటినీ వేసి జ్యూస్‌లా చేసుకోవాలి. ఈ జ్యూస్‌ని గ్లాసుల్లోకి పోసుకొని తీసుకోబోయే ముందు కొన్ని ఐస్‌క్యూబ్స్, పైన పుదీనా ఆకులతో గార్నిష్ చేసుకుని తాగితే టేస్టీగానూ ఆకర్షణీయంగానూ ఉంటుంది. దానిమ్మతో.. కావల్సిన పదార్థాలు : దానిమ్మకాయలు – ఐదు లేక ఆరు తయారుచేసే విధానం : ముందుగా దానిమ్మకాయలని కోసి వాటిలోని విత్తనాలని తీసుకుని చల్లటి నీటిలో అరగంటసేపు ఉంచాలి. తర్వాత మిక్సీజార్‌లో దానిమ్మ గింజలని వేసుకుని పదిహేను, ఇరవై నిమిషాలపాటు జాగ్రత్తగా పేస్ట్ చేసుకోవాలి. ఇందులో నీటిని కలుపుకోకుండా జ్యూస్‌లా చేసుకోవాలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని జ్యూస్ వడకట్టే దానితో వేరే గిన్నెలోకి వడకట్టుకోవాలి. ఈ జ్యూస్‌ని ఫ్రిజ్‌లో పెట్టుకుంటే ఐదు, ఆరు రోజులు నిల్వ ఉంటుంది. మీరు తీసుకోబోయే ముందు కొద్దిగా నిమ్మరసం, పంచదార లేకపోతే తేనె, ఐస్‌క్యూబ్స్ వేసుకుని, తాగితే చాలా టేస్టీగా ఉంటుంది. నారింజతో.. కావల్సిన పదార్థాలు : నారింజపండ్లు– ఆరు లేదా ఏడు, నిమ్మరసం, పంచదార, తేనె, బెల్లం ఏదైనా సరే.. – రుచికి తగినంత. తయారుచేసే విధానం : నారింజకాయల్ని తొనలుగా తీసుకుని వాటిలో కొద్దిగా నిమ్మరసం కలిపి మిక్సీజార్‌లో వేసి జ్యూస్‌లా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని స్టౌపై పాన్ పెట్టి అందులో వేసి పది నిమిషాలపాటు ఉడికించుకోవాలి. అందులో పంచదార కానీ, తేనె, కానీ, బెల్లం కానీ మీకిష్టమైనది వేసుకోవచ్చు. ఇది చల్లారాక గ్లాసుల్లో పోసుకుని, తాగవచ్చు. అలాగే ఇది కూడా కొన్ని గంటలపాటు నిల్వ ఉంటుంది. దీన్ని అలాగే తాగాలనుకుంటే తాగొచ్చు. లేకపోతే నారింజ జ్యూస్ సగం తీసుకుని, సగం నీటిని కలుపుకునీ తాగొచ్చు. చిక్కగా ఉంటుంది. కాబట్టి నీటిని కలుపుకున్నా టేస్టీగానే ఉంటుంది. మామిడి, సపోటాతో.. కావల్సిన పదార్థాలు : సపోటా – ఐదు లేక ఆరు, మామిడిపండు – ఒకటి (మీడియం సైజుది) పాలు – రెండు గ్లాసులు, పంచదార – మూడు లేదా నాలుగు టేబుల్‌స్పూన్లు, ఐస్ క్యూబ్స్ – నాలుగు లేక ఐదు. తయారుచేసే విధానం : ముందుగా సపోటాపైనున్న తోలు, లోపల గింజలు తీసేయాలి. లోపల గుజ్జు వరకు వేరుచేసి పక్కన పెట్టుకోవాలి. అలాగే మామిడిపై తొక్కని, తీసేసి ముక్కలుగా కోసుకోవాలి. ఇప్పుడు మిక్సీజార్‌లో సపోటా గుజ్జు, మామిడికాయ ముక్కలు, పాలు, పంచదార, ఐస్‌క్యూబ్స్ వేసుకుని జ్యూస్‌లా చేసుకోవాలి. అంతే మామిడి సపోటా జ్యూస్ రెడీ అయినట్టే. దీన్ని తీసుకోబోయే ముందు డ్రై ఫ్రూట్స్.. చల్లగా కావాలనుకుంటే మరికొన్ని ఐస్‌క్యూబ్స్ వేసుకోవచ్చు. వడదెబ్బ తగలకుండా కాపాడతాయి జ్యూస్‌లో మంచి లవణాలతోపాటు ఫైబర్ ఉంటుంది. ఇవి రోగనిరోధక శక్తిని కలిగి ఉంటాయి. వీటిలో విటమిన్– ఇ కూడా ఉంటుంది. ఇవి శరీరానికి తక్షణ శక్తిని ఇవ్వగలవు. ద్రాక్ష జ్యూస్ చర్మానికి, గుండెకు మంచిది. నారింజ జ్యూస్ గర్భిణీలకు, అధిక కొలెస్ట్రాల్ ఉన్న వారికి మంచిది. దానిమ్మ జ్యూస్ గుండెకు మంచిది. ఇది మంచి యాంటిబయోటిక్‌గా పనిచేస్తుంది. బిపి ఉన్నవారికీ చాలా మంచిది. పుచ్చకాయలో ఉప్పుశాతం, విటమిన్–సి,ఎన్‌తో పాటుగా ఫైబర్ ఉంటుంది. నిమ్మకాయ రసం చాలా మంచిది. మామిడి అధిక కెరోటినాయిడ్స్, అధిక లవణాలు ఉంటాయి. ఇవి వడదెబ్బ తగలకుండా మనల్ని కాపాడతాయి. సపోటా జ్యూస్ అధిక శక్తినిస్తుంది. ఇది ఫైబర్‌ను అభివృద్ధి చేయడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది.

# మొలకలు రకాలు, పోషకాలు, ఆరోగ్య లాభాలు



మొలకెత్తిన గింజలు, మీ సంపూర్ణ ఆరోగ్యానికి ప్రయోజనం చేకూర్చే అనేకరకాల విటమిన్లు మరియు ఖనిజాలతో కూడుకుని ఉండే ఆరోగ్యకరమైన ఆహారాలలో ఒకటిగా ఉన్నాయి. విత్తనాలు లేదా కూరగాయల ముక్కలను నీటిలో నానబెట్టినప్పుడు, క్రమంగా అవి మొలకెత్తడం ప్రారంభమవుతాయి. మరియు ఈ ప్రక్రియను స్ప్రౌటింగ్ అని వ్యవహరిస్తారు. మొలకెత్తిన గింజలు తేలికగా పెరుగుతాయి మరియు మీ ఆహార ప్రణాళికకు జోడించదగినవిధంగా అనువుగా ఉంటాయి. మొలకెత్తిన గింజలు అంటే ఏమిటి ? గింజలను నీటిలో నానబెట్టినప్పుడు, మొక్కలుగా పరిణతి చెందడానికి ప్రయత్నిస్తుంది. క్రమంగా గింజల నుండి మొలకలు ప్రారంభమవుతాయి. విత్తనాలను కొన్ని గంటలపాటు నీటిలో నానబెట్టిన తర్వాత, అవి తేమ మరియు ఉష్ణోగ్రతల సరైన కలయికకు బహిర్గతం అయినప్పుడు మొలకలు రావడం ప్రారంభమవుతాయి. మరియు రెండు నుంచి ఏడు రోజులపాటు పెరగడానికి అనుమతించబడుతాయి. మొలకెత్తిన గింజలు సాధారణంగా 2 నుండి 5 సెం.మీ పొడవు వరకు పెరుగుతాయి. మొలకెత్తిన గింజల రకాలు : మొలకెత్తిన గింజలలోని అత్యంత సాధారణ రకాలను ఇక్కడ పొందుపరచబడ్డాయి : ? చిక్కుడు మరియు బఠాణీ మొలకలు – వీటిలో కాయ ధాన్యాలు, సోయాబీన్స్, ముడి పెసలు, కిడ్నీ బీన్స్, బఠాణీ, గార్బాంజో బీన్స్, అడ్జుకీ బీన్స్ మరియు బ్లాక్ బీన్స్ ప్రధానంగా ఉన్నాయి. ? గింజలు మరియు విత్తనాల ద్వారా మొలకలు – వీటిలో బాదం, గుమ్మడికాయ విత్తనాలు, నువ్వులు, పొద్దుతిరుగుడు విత్తనాలు, ముల్లంగి విత్తనాలు మరియు అల్ఫాల్ఫా విత్తనాలు ఉంటాయి. ? పైరు గింజలు – వీటిలో బక్వీట్, కాముత్ (గోధుమలలో ఒక రకం), క్వినోవా, బ్రౌన్ రైస్, అమరాంత్ మరియు ఓట్స్ మొదలైన మొలకలు ఉన్నాయి. ? కాయగూరలు లేదా ఆకుజాతికి చెందిన మొలకలు – వీటిలో బ్రోకోలీ, ముల్లంగి,, దుంప కూరలు, క్రెస్ మరియు మెంతులు మొదలైనవి ఉంటాయి. మొలకెత్తిన గింజలలోని పోషకాల సమాచారం : మొలకెత్తే ప్రక్రియ, గింజలలోని పోషకాల స్థాయిలను రెట్టింపు చేస్తుంది. మొలకెత్తిన గింజలు ప్రోటీన్, మెగ్నీషియం, ఫాస్ఫరస్, మాంగనీస్, ఫోలేట్, విటమిన్ సి మరియు విటమిన్ కె యొక్క అద్భుతమైన వనరుగా ఉంటుంది. మొలకెత్తే గింజలు, ప్రోటీన్ నిల్వలలో అధికంగా ఉంటాయని అధ్యయనాలలో తేలింది. మొలకెత్తిన గింజలు యాంటీ ఆక్సిడెంట్లు మరియు మొక్కల సమ్మేళనాలలో సమృద్ధిగా ఉంటాయి. మరియు ఇవి అధిక స్థాయిలో ఆవశ్యక అమైనో ఆమ్లాలను కూడా కలిగి ఉంటాయి. మొలకెత్తిన గింజలలో ఉండే ప్రోటీను నిల్వలు సులభంగా జీర్ణమవుతాయి. ఎందుకంటే మొలకెత్తే ప్రక్రియ సమయంలో యాంటి న్యూట్రియంట్స్ శాతాన్ని తగ్గించి, పోషకాలను శరీరం గ్రహించడానికి సులభంగా ఉండేలా చేస్తుంది. మొలకెత్తిన గింజల వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు : 1. జీర్ణక్రియ మెరుగుపడుతుంది : మొలకెత్తిన గింజలు అధిక మొత్తాలలో సజీవ ఎంజైములను కలిగి ఉంటాయి. ఇవి జీవక్రియ ప్రక్రియను పెంచడంలో మరియు శరీరంలోని రసాయనిక చర్యలను మెరుగుపరచడంలో సహకరిస్తాయి. ఆహారాన్ని పగలగొట్టి, జీర్ణ వాహిక ద్వారా పోషకాల శోషణను పెంచడానికి ఎంజైములు సహాయం చేస్తాయి. దీనికి అదనంగా, మొలకెత్తిన గింజలు అధిక మొత్తంలో పీచును (కరగని రకం) కలిగి ఉంటాయి, ఇది మలవిసర్జన సజావుగా సాగేలా చేస్తుంది. మరియు మలబద్ధకం అవకాశాలను తగ్గిస్తుంది. 2. గుండె ఆరోగ్యాన్ని పెంపొందించడం : మొలకెత్తిన గింజలను తినడం మూలంగా, శరీరంలో మంచి కొలెస్ట్రాల్ పెరిగి చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. బ్రోకలీ మొలకలు అనేకరకాల జీవ క్రియాత్మక సమ్మేళనాలను కలిగి ఉంటాయి, ప్రత్యేకంగా సల్ఫోరఫనే సమ్మేళనాన్ని కలిగి ఉంటుంది. ఇది ప్లాస్మా యొక్క యాంటీ ఆక్సిడెంట్స్ సామర్థ్యాన్ని పెంచుతుంది. మరియు లిపిడ్ పెరోక్సిడేషన్, సీరం ట్రైగ్లిసరాయిడ్స్, ఆక్సిడేటివ్ స్ట్రెస్ ఇండెక్స్, సీరం ఇన్సులిన్, ఇన్సులిన్ నిరోధకత, మరియు టైప్ 2 డయాబెటిక్ రోగుల్లో ఆక్సీకరణం చెందిన ఎల్.డి.ఎల్(చెడు) కొలెస్ట్రాల్ నిల్వలను తగ్గిస్తుంది. ఇదేవిధంగా, ఫైటోఎరోజెన్ నిల్వలు ఉన్న కారణంగా, గుండె ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడతాయని చెప్పబడుతుంది.


3. బరువు తగ్గడంలో సహాయం : మొలకెత్తిన గింజలు వాటిలోని అధిక ఫైబర్ కంటెంట్ మూలంగా బరువు తగ్గడంలో ఉత్తమంగా సహాయం చేస్తుందని చెప్పబడుతుంది. ఫైబర్ మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండి ఉండేలా చూడగలుగుతుంది. మరియు ఆకలి కోరికలను నిరోధిస్తుంది, ఇది ఘ్రెలిన్ అనే ఆకలి హార్మోన్ విడుదలను ఆపుతుంది. వేరుశనగ మొలకలు ఊబకాయంతో బాధపడుతున్న మహిళల్లో ఉదర భాగంలో కొవ్వును తగ్గించగలవని చెప్పబడుతుంది. 4. రక్తంలోని చక్కెర స్థాయిలను అదుపులో అదుపులో ఉంచుతుంది.. మొలకెత్తిన గింజలను తరచుగా తీసుకోవడం మూలంగా, మీ రక్తంలోని చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవచ్చు. మొలకెత్తిన గింజలు అమైలేజ్ ఎంజైమ్ యొక్క కార్యకలాపాలను నియంత్రించే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని ఒక అధ్యయనంలో చెప్పబడింది. ఈ ఎంజైమ్లు చక్కెరలను కరిగించి జీర్ణం చేయడంలో సహాయపడగలవని చెప్పబడింది. బ్రోకోలీ గింజలు సల్ఫొరఫే సమ్మేళనాలలో సమృద్ధిగా ఉంటాయి, ఇది టైప్ 2 మధుమేహంతో ఉన్న ప్రజలలో గ్లూకోజ్ స్థాయిలను మెరుగుపరుస్తుంది. ఇకమీదట మీ క్రెడిట్ స్కోర్ తక్కువగా ఉండదు. క్లిక్ చేయండిడమెరుగుపరచుకోండి లోన్ నిరాకరించబడిందా? ఉచితంగా ఇక్కడ మీ స్కోర్ ను తెలుసుకోండి డాక్టర్లు విస్తుపోయారు! అద్భుత ఉత్పత్తితో 4 వారాల్లో 23 కేజీలు తగ్గాడు! 5. క్యాన్సర్ను నివారిస్తుంది : ముడి బ్రోకోలి మొలకలలోని సమ్మేళనాలు క్యాన్సర్ పోరాట సమ్మేళనాల ఘనమైన మూలంగా చెప్పబడుతుంది. బ్రోకోలీ మరియు దాని మొలకలలో కనిపించే ప్రధాన సమ్మేళనాలైన గ్లూకోసైనోలేట్స్ విచ్ఛిన్నమైన తర్వాత, అవి ఐసోథియోసైనేట్స్ వలె రూపాంతరం చెందుతాయి. ఈ ఐసోథియోసైనేట్స్ లో యాంటీ క్యాన్సర్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు అధికంగా ఉంటాయని చెప్పబడుతుంది. బ్రోకోలీ గింజలు ప్రోస్టేట్ క్యాన్సర్ను నిరోధించడంలో ఉండగలవని మరో అధ్యయనం తేల్చింది.

# అజీర్తికి కొత్తిమీరతో చెక్!



కొత్తమీరతో కూరలకు మంచి రుచి వస్తుంది. అంతేకాదు, కొత్తిమీరను అలాగే నేరుగా కూరగా చేసుకున్నా, పచ్చడిగా చేసుకు తిన్నా బాగుంటుంది. మరి కొన్ని ప్రయోజనాలు దీంతో ఉన్నాయి. అజీర్తిని నివారించడంలో కొత్తిమీర చక్కగా పనిచేస్తుంది. కొత్తిమీర జ్యూస్‌ను ఉదయాన్నే పరగడుపునే తాగితే జీర్ణ సమస్యలైన గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం తగ్గుతాయి. కొత్తిమీర జ్యూస్‌ను రోజూ తాగడం వల్ల శరీరం శుభ్రమవుతుంది. శరీరంలో ఉండే విష, వ్యర్థ పదార్థాలు బయటకు వెళ్లిపోతాయి. జ్వరం వచ్చిన వారు కొత్తిమీర జ్యూస్ తాగితే ఫలితం ఉంటుంది. కొత్తిమీరలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ మైక్రోబియల్ గుణాలు అన్నిరకాల జ్వరాలను తగ్గిస్తాయి. జీర్ణకోశంలో గ్యాస్ ఉత్పత్తి కానివ్వదు. సులభంగా మూత్ర విసర్జన జరిగేట్టు చేసి, కిడ్నీల ఆరోగ్యానికి కొత్తిమీర దోహదపడుతుంది. కొత్తిమీర జ్యూస్ తీసుకోవడం వల్ల విటమిన్ ఎ, బి1, బి2, సి లభిస్తాయి. ఐరన్ లోపంతో బాధపడుతున్న వారు కొత్తిమీర జ్యూస్‌ను తాగితే ఫలితం ఉంటుంది.కొత్తిమీర టీ తాగితే రక్తంలో కొలెస్ట్రాల్, లిపిడ్ లెవల్స్ తగ్గుతాయి. యువతులలో హార్మోన్లు సరిగ్గా పనిచేస్తాయి.

# ఆరోగ్య తైలాలు



ఎన్నో జబ్బులు వంటనూనెలు మితిమీరి వాడటం వల్లే వస్తుంటాయి. అలాగని వాటిని పూర్తిగా మానే సినా మంచిది కాదు. కాబట్టి ఏ నూనెలో ఏముం టుందో తెలిస్తే అవసరాన్ని బట్టి అది వాడవచ్చు. బాదం నూనె : ఈ నూనె ముఖ్యంగా రెండు సమస్యలను తగ్గిస్తుంది. ఒకటి గుండెజబ్బు, రెండు క్యాన్సర్. మంచి కొవ్వును పెంచుతుంది. కొబ్బరినూనె :చెడు బ్యాక్టీరియాను తరిమేస్తుంది. జీర్ణశక్తిని పెంపొందించి రోగనిరోధకశక్తిని పెంపొందిస్తుంది. కొబ్బరినూనె వాడకంతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. రైస్‌బ్రాన్ ఆయిల్ : ఇందులో కొలెస్ట్రాల్ చాలా తక్కువ. మోనోశాచురేటెడ్ ఫ్యాటీ ఆసిడ్స్ ఎక్కువ. సహజసిద్ధమైన విటమిన్–ఇ లభిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలం. చర్మకాంతిని మెరుగుపరిచే పోషకాలు రైస్‌బ్రాన్‌లో ఉంటాయి. ఈ నూనెతో ఇన్సులిన్ రెసిస్టెన్సీ పెరుగుతుంది.

ఆలివ్ ఆయిల్ : అల్జీమర్స్, పార్కిన్‌సన్ వంటి నాడీ మండల వ్యాధులు రాకుండా కాపాడుతుంది. ఆర్థరైటిస్ నొప్పులను తగ్గిస్తుంది. గుండెపోటు రాకుండా అడ్డుకుంటుంది. సన్‌ఫ్లవర్ నూనె: పొద్దుతిరుగుడు గింజల నూనె వాడకం శ్రేయస్కరం. ముఖ్యంగా హృద్రోగ సంబంధిత జబ్బుల్ని రాకుండా కాపాడుతుంది. క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు మంచిది. ఈ నూనెలోని యాంటీఆక్సిడెంట్స్ వల్ల ఆర్థరైటిస్ నొప్పులు తగ్గుతాయి. కొలోన్ క్యాన్సర్ రాకుండా అడ్డుకుం టుందీ నూనె. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. నాడీమండల వ్యవస్థను చురుగ్గా మార్చివేస్తుంది. వేరుశనగ నూనె :శరీరానికి కావాల్సిన ఎనర్జీని ఇచ్చే నూనె ఇది. మోనో శాచురేటెడ్, పోలీ అన్‌శాచురేటెడ్ ఫ్యాట్స్ అధికం. హృద్రోగాలు, క్యాన్సర్ వంటి జబ్బులు రాకుండా కాపాడే ఒమెగా–3 ఫ్యాటీ ఆసిడ్స్ కూడా వేరుశనగ నూనెలో ఉన్నాయి. అయితే అత్యధిక ఉష్ణోగ్రత వద్ద వేడి చేసినప్పుడు పొగ ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది.

ఆవనూనె :జీర్ణశక్తిని పెంపొందించే గుణం అధికం. ఉదరంలో పేరుకుపోయిన చెడు బ్యాక్టీరియా, వైరస్‌ను అడ్డుకుంటుంది ఆవనూనె. దగ్గు, జలుబులతో పాటు చర్మ సమస్యలకు చక్కటి పరిష్కారం అందిస్తుంది. ఈ నూనె వాడకం వల్ల కడుపులో మంట కూడా తగ్గుతుంది. పామ్ ఆయిల్ :కెరొటిన్, విటమిన్–ఇలతో పాటు యాంటీ ఆక్సిడెంట్స్ పామ్ ఆయిల్‌లో ఉంటాయి. వయసును తగ్గించే గుణాలు కూడా ఇందులో ఎక్కువ. క్యాన్సర్, అల్జీమర్స్, ఆర్థరైటిస్ బాధితులకు పామ్ ఆయిల్ మంచిది. అయితే మోతాదుకు మించి వాడకూడదు.

# ఆరెంజ్ పీల్ : ఆరోగ్య ప్రయోజనాలు



మనం నారింజ పండును తీసుకునేటప్పుడు, దాని తొక్కతో ఎటువంటి ఉపయోగం లేదని భావిస్తూ, తరచుగా పారవేస్తూ ఉంటాం. కానీ వాస్తవానికి నారింజ తొక్కలో ఉండే ప్రయోజనాలు అన్నీ ఇన్ని కాదు. నారింజ తొక్కలో అనేకరకాల వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించగల ఆరోగ్య ప్రయోజనాలు అధికంగా కలిగి ఉన్నట్లుగా తెలుస్తుంది. ప్రధానంగా ఈ లక్షణాలు ఇన్ఫ్లమేషన్ (వాపు) ను తగ్గించడంలో ప్రభావవంతంగా ఉంటుందని చెప్పబడింది. క్రమంగా ఇన్ఫ్లమేషన్ సంబంధిత అనారోగ్య సమస్యలను తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. నారింజ తొక్క వంటి సిట్రస్ పండ్ల తొక్కలలో వివిధ రకాల ఫైటోకెమికల్స్ నిక్షేపాలు అధికంగా ఉంటాయి. ఇవి వ్యాధులను నిరోధించడంలో, డిఎన్ఎ డ్యామేజీని రిపేర్ చేయడంలో మాత్రమే కాకుండా శరీరం నుండి కార్సినోజెన్స్ తొలగించడంలో కూడా అత్యుత్తమ ప్రభావాలను కలిగి ఉంటాయని చెప్పబడింది. సిట్రస్ తొక్కలు యాంటీ క్యాన్సర్ గుణాలను కలిగి ఉంటాయని పరిశోధకులు కనుగొన్నారు. సిట్రస్ తొక్కలలో ఉండే పాలీమెథాక్సిఫ్లేవన్లు (ఖఓఈబ), ఒక రకమైన ఫ్లేవొనోయిడ్ వలె పనిచేస్తాయి. ఇవి కాన్సర్ ఎదుగుదలను నిరోధించగలవు. మరియు క్యాన్సర్ కణాలతో పోరాడే లక్షణాలను కలిగి ఉంటాయి. ఇది కార్సినోజెనోసిస్ను ఇతర అవయవాలకు వ్యాప్తి చెందకుండా నిరోధిస్తుంది మరియు ప్రసరణ వ్యవస్థ ద్వారా కాన్సర్ కణాలు ప్రసరించకుండా అదుపు చేసి, వాటి సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. క్రమంగా కాన్సర్ నివారణలో సహాయపడగలదని చెప్పబడుతుంది. నారింజ తొక్కలు ఎక్కువగా హెస్పెరిడన్ నిక్షేపాలను కలిగి ఉంటాయి. ఇది కొలెస్ట్రాల్ మరియు రక్తపోటు నిర్వహించడానికి సహాయపడే ఫ్లేవొయిడ్. అదేవిధంగా, నారింజ తొక్కలలో ఉండే పాలీమెథాక్సీఫ్లెవోన్స్ కూడా సమర్థవంతంగా కొలెస్ట్రాల్ను తగ్గించగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నట్లుగా చెప్పబడుతుంది. దీర్ఘకాలిక వాపు ( క్రానిక్ ఇన్ఫ్లమేషన్) అనేది గుండె జబ్బులు, క్యాన్సర్, మధుమేహం, అల్జీమర్స్ వ్యాధి వంటి రకరకాల వ్యాధులకు మూలకారణం. నారింజ తొక్కలలో ఉండే ఫ్లేవొనాయిడ్లు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయని చెప్పబడింది, ఇవి వాపును, మంటను అదుపులో ఉంచడానికి సహాయపడుతుంది. అధికంగా ఆల్కహాల్ మరియు ధూమపానం సేవించడం అనేది, కాలక్రమేణా గ్యాస్ట్రిక్ అల్సర్స్ సమస్యకు దారితీస్తుంది. అయితే సిట్రస్ పండ్ల తొక్కల సారం, ఎలుకలలో గ్యాస్ట్రిక్ అల్సర్స్ ను సమర్థవంతంగా తగ్గించగలిగిందని ఒక అధ్యయనంలో తేలింది. టాంజరిన్ మరియు స్వీట్ ఆరెంజ్ తొక్కలలో కనిపించే హెస్పెరిడిన్, యాంటీ అల్సర్ లక్షణాలను కలిగి ఉంటుందని చెప్పబడుతుంది. నారింజ తొక్కలు డైటరీ ఫైబర్లకు మంచి వనరుగా ఉంటుంది. ఇది రక్తంలోని చక్కెర స్థాయిలను క్రమబద్ధీకరించగలదని చెప్పబడింది. జర్నల్ నేచురల్ ప్రొడక్ట్ రీసెర్చ్ ప్రచురించిన ఒక అధ్యయనంలో, నారింజ తొక్కల సారం డయాబెటిక్ నెఫ్రోపతి చికిత్సలో సహాయపడగలదని చెప్పబడింది. ఫుడ్ కెమిస్ట్రీ అనే జర్నల్లో ప్రచురించిన ఒక అధ్యయనంలో, ఎండిన సిట్రస్ పండ్ల తొక్కల సారం వివిధ రకాల జీర్ణ రుగ్మతల చికిత్సలో ఎంతగానో సహాయపడుతుందని కనుగొన్నారు. సిట్రస్ తొక్కలు యాంటీ ఆక్సిడెంట్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలను కలిగి ఉండటమే దీనికి కారణం.

# స్పోర్ట్స్ న్యూస్

## థాంక్యూ రూట్.. మా నాన్న పరువు, మా అందరి కళ్లను కాపాడావు..!

యాషెస్ సిరీస్‌లో ఆస్ట్రేలియా గడ్డపై ఏళ్లుగా ఊరిస్తున్న శతకాన్ని ఎట్టకేలకు సాధించాడు జో రూట్‌గబ్బా స్టేడియంలో పింక్ బాల్ టెస్టులో సూపర్ సెంచరీతో ఇంగ్లండ్‌ను ఆదుకున్నాడు రూట్. ఆసీస్ బౌలర్లను విసిగిస్తూ సాధికారిక ఇన్నింగ్స్ ఆడిన రన్ మెషీన్‌పై ప్రశంసలు కురుస్తున్నాయి. ఆస్ట్రేలియా దిగ్గజం మాథ్యూ హేడెన్ అయితే ఇంగ్లండ్ స్టార్‌కు మరీమరీ కృతజ్ఞతలు తెలిపాడు. ఈ లెజెండ్ కూతురు గ్రేస్ సైతం రూట్‌కు ధన్యవాదాలు చెప్పింది. వీరిద్దరూ ప్రత్యేకంగా రూట్‌ను అభినందించడానికి ఓ కారణముంది.యాషెస్ సిరీస్‌కు ముందు భారత జట్టుపై మూడు సెంచరీలతో ఫామ్ చాటుకున్నాడు జో రూట్. అదే ఊపులో ఆసీస్ గడ్డపై గబ్బా వేదికగా తనసెంచరీ కలను సాకారం చేసుకున్నాడు రూట్. చివరి వికెట్ పడకుండా ఇంగ్లండ్ స్కోర్ 300 దాటించిన రూట్‌పైన ఆస్ట్రేలియా ఆటగాళ్లు కోపంగా ఉన్నవేళ మాథ్యూ హేడెన్ మాత్రం ప్రశంసలు కురిపించాడు. 'ఆస్ట్రేలియా గడ్డపై సెంచరీ కొట్టినందుకు అభినందనలు. క్రికెట్‌లో నా అంత మందమైన చర్మం మరొకరికి లేదు. అయితే.. నేను మంచి ఉద్దేశంతోనే న్యూడ్ వాక్ ఛాలెంజ్ చేశాను. నువ్వు వంద చేసి నా పరువు కాపాడావు కాబట్టి అభినందనలు. పది ఫిఫ్టీల తర్వాత ఎట్టకేలకు సెంచరీ సాధించావు' అని రూట్ సెంచరీపై హేడెన్ స్పందించాడు.యాషెస్ సిరీస్ ప్రారంభానికి ముందు 'ఆల్ ఓవర్ బార్ ది క్రికెట్' అనే పాడ్‌కాస్ట్ షోలో మాథ్యూ హేడెన్ పాల్గొన్నాడు. ఈ సందర్భంగా 'యాషెస్ ఆల్‌టైమ్ జట్టు'లో రూట్ పేరు లేకపోవడాన్ని అతడు తప్పుపట్టాడు. ఫ్యాబ్ -4లో ఎవరికీ అందనంత ఎత్తులో ఉన్న రూట్‌ను పక్కన పెట్టడం అవివేకమని హేడెన్ అన్నాడు. అంతటితో ఆగకుండా ఎవరూ ఊహించని కామెంట్ చేశాడీ వెటరన్. యాసెస్‌లో ఇంగ్లండ్ స్టార్ జో రూట్ సెంచరీ చేయకుంటే తాను మెల్‌బోర్న్ క్రికెట్ మైదానం(ఓఅఉ)లో నగ్నంగా నడుస్తానని వెల్లడించాడు. 'ఇంగ్లండ్ స్క్వాడ్‌లో అన్నివిధాల ఉపయుక్తమైన క్రికెటర్ రూట్. మీరు అతడిని ఆల్‌టైమ్ టీమ్‌లో తీసుకోకపోవడం నన్ను ఆశ్చర్యానికి గురి చేసింది.ప్రస్తుతం రూట్ సగటు 40. అత్యధిక స్కోర్ 180. ఈ వేసవిలో ఆసీస్‌పై అతడు సెంచరీ కొట్టకుంటే నేను ఎంసీజీలో నగ్నంగా నడుస్తాను' అని ఆల్‌ఓవర్ బార్ ది క్రికెట్ పాడ్‌కాస్ట్‌లో హేడెన్ పేర్కొన్నాడు. హేడెన్ చేసిన కామెంట్స్‌పై అతడి కూతురు గ్రేస్ హ్యారిస్ ఫన్నీగా స్పందించింది. 'ప్లీజ్ రూట్.. సెంచరీ కొట్టు' అని కామెంట్ చేసింది. గబ్బాలో రూట్ సెంచరీ కొట్టడంతో ఖుషీ అయిన గ్రేస్.. ఇంగ్లండ్ స్టార్‌కు ధన్యవాదాలు తెలిపింది. 'రూట్ నీకు ధన్యవాదాలు. నువ్వు మా అందరి కళ్లను కాపాడావు' అని గ్రేస్ పోస్ట్ పెట్టింది.అండర్సన్ ? టెండూల్కర్ ట్రోఫీలో మూడు సెంచరీలతో కదం తొక్కిన రూట్.. ఒకే ఒక ఇన్నింగ్స్‌తో దిగ్గజాలు రాహుల్ ద్రవిడ్, జాక్వెస్ కలిస్, రికీ పాంటింగ్ రికార్డులు బద్ధలు కొట్టాడు. భీకర ఫామ్‌లో ఉన్న అతడు కచ్చితంగా యాషెస్ సిరీస్‌లో వంద కొడుతాడనే ధీమాతోనే హేడెన్ 'న్యూడ్ వాక్' కామెంట్ చేశాడు. అయితే? ఆస్ట్రేలియాపై రూట్ రికార్డు ఏమంత ఘనంగా లేదు. గత 27 ఇన్నింగ్స్‌ల్లో 35.68 సగటుతో 892 రన్స్ చేశాడంతే. మూడుసార్లు రూట్ 80 ల్లోనే ఔటయ్యాడు. అందుకే.. హేడెన్ అంచనా తప్పుతుందని.. అతడిని మెల్‌బోర్న్‌లో నగ్నంగా చూడాల్సి వస్తుందేమోనని అందరూ అనుకున్నారు. కానీ.. రూట్ తన క్లాస్ ఆటతో 181 బంతుల్లో సెంచరీ సాధించాడు.



## బెడిసికొట్టిన ఆసీస్ వ్యూహం.. డబ్ల్యూటీసీ పాయింట్స్‌లో కోత !

ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో టెస్ట్‌లో ఆస్ట్రేలియా వ్యూహం బెడిసి కొట్టింది. బ్రిస్బేన్ వేదికగా జరుగుతున్న ఈ పింక్ బాల్ డే/నైట్ మ్యాచ్‌లో స్పిన్నర్ లేకుండా బరిలోకి దిగిన ఆసీస్.. భారీ మూల్యం చెల్లించుకుంది. స్పిన్నర్ నాథన్ లయన్‌పై వేటు వేసిన ఆసీస్.. ఐదుగురు పేసర్లతో బరిలోకి దిగింది.స్పిన్నర్ లేకపోవడంతో ఆసీస్ నిర్ణీత సమయంలో బౌలింగ్ పూర్తి చేయలేకపోయింది. స్లో ఓవర్‌రేట్‌కు కారణమైంది. తొలి ఇన్నింగ్స్‌లో నిర్ణీత సమయం కంటే 8 ఓవర్లు తక్కువగా వేసింది. స్లో ఓవర్ రేట్‌కు కారణమైన ఆసీస్‌పై ఐసీసీ చర్యలు తీసుకోనుంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్స్‌లో కోత పడనుంది. ఓవర్‌కు ఒక పాయింట్ చొప్పున కోత విధించనున్నారు.ఈ లెక్కన ఆసీస్ డబ్ల్యూటీసీ పాయింట్స్‌లో 8 పాయింట్ల కోతకు గురవ్వనున్నాయి. ఆసీస్ ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులో కూడా కోత పడనుంది. రెండో ఇన్నింగ్స్‌లో కూడా స్లో ఓవర్ రేట్ కారణమైతే మరికొన్ని పాయింట్లకు కోతకు గురవుతాయి. ఈ జరిమానా.. ఆసీస్ ఫైనల్ చేరే అవకాశాలను సంక్లిష్టం చేయనుంది.స్పిన్నర్ లేకపోవడంతోనే ఆసీస్ నిర్ణీత సమయంలో ఓవర్లను పూర్తి చేయలేకపోయింది. ఐదుగురు పేసర్లు బౌలింగ్ చేయడంతో ఆలస్యమైంది. అంతేకాకుండా ఇంగ్లండ్ స్వేచ్ఛగా బ్యాటింగ్ చేయగలిగింది. తొలి ఇన్నింగ్స్‌లో 334 పరుగులకు ఆలౌటైంది. జోరూట్(206 బంతుల్లో 15 ఫోర్లు, సిక్స్‌తో 138 నాటౌట్) అజేయ శతకంతో రాణించాడు. జాక్ క్రాలీ(76) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్(6/75) ఆరు వికెట్లు తీయగా.. మిచెల్ నెజర్, స్కాట్ బోలాండ్, బ్రెండన్ డగ్గెట్ తలో వికెట్ తీసారు.స్పిన్నర్ లేకుండా బరిలోకి దిగడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇంగ్లండ్ బ్యాటర్ జాక్ క్రాలీ ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. 'టాస్ పడగానే నాథన్ లయన్ జట్టులో లేడనే విషయం మమ్మల్ని ఆశ్చర్యానికి గురి చేసింది. అతను లేకపోవడం మాకు కలిసొచ్చింది. పేసర్లను ఎదుర్కోవడం సులువైంది. బౌలింగ్‌లో వైవిధ్యం లేకపోవడంతో స్వేచ్ఛగా బ్యాటింగ్ చేశాను. ఆట కొనసాగే కొద్దీ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా మారింది.'అని జాక్ క్రాలీ తెలిపాడు.




## చరిత్ర సృష్టించిన జో రూట్.. ఇంగ్లండ్ భారీ స్కోర్!

ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జోరూట్ చరిత్ర సృష్టించాడు. యాషెస్ సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియాతో బ్రిస్బేన్ వేదికగా జరుగుతున్న పింక్ బాల్ రెండో టెస్ట్‌లో అజేయ శతకంతో చెలరేగాడు. ఆస్ట్రేలియా గడ్డపై జోరూట్‌కు ఇదే తొలి శతకం కావడం గమనార్హం. టెస్ట్‌ల్లో ఇప్పటి వరకు 40 శతకాలు సాధించిన జోరూట్.. ఆస్ట్రేలియాపై మూడెంకల స్కోర్ అందుకునేందుకు ఇన్నాళ్లు నిరీక్షించాడు.కెరీర్‌లో లోటుగా మారిన ఈ సెంచరీని సాధించేందుకు జోరూట్‌కు తాజా పర్యటనలో మూడు ఇన్నింగ్స్‌ల సమయం పట్టింది. తొలి టెస్ట్‌లో దారుణంగా విఫలమైన జోరూట్.. పింక్ బాల్ టెస్ట్‌లో తన ట్రేడ్ మార్క్ బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. మిచెల్ స్టార్క్ ధాటికి ఆదిలోనే బెన్ డకెట్, ఓలీ పోప్ డకౌటవ్వగా.. జాక్ క్రాలీ(76)తో కలిసి జోరూట్ జట్టును ఆదుకున్నాడు. మూడో వికెట్‌కు 107 పరుగుల భాగస్వామ్యాన్ని అందించాడు. జాక్ క్రాలీ వెనుదిరిగినా.. హ్యారీ బ్రూక్(31), బెన్ స్టోక్స్(19), విల్ జాక్స్(19), జోఫ్రా ఆర్చర్(32 బ్యాటింగ్)ల సాయంతో విలువైన భాగస్వామ్యాలను నెలకొల్పాడు.ఈ క్రమంలో 83 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న జోరూట్.. 181 బంతుల్లో శతకాన్ని పూర్తి చేశాడు. ఈ భారీ ఇన్నింగ్స్‌తో ఆస్ట్రేలియా గడ్డపై 1000 పరుగుల మార్క్‌ను అందుకున్నాడు. ఇప్పటి వరకు ఆసీస్ గడ్డపై 30 ఇన్నింగ్స్‌లు ఆడిన జోరూట్ 1006 పరుగులు చేశాడు. ఇందులో తాజా సెంచరీతో పాటు 9 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో జోరూట్‌కు ఇది 22వ సెంచరీ. ఇప్పటికే ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్న జోరూట్.. తన స్థానాన్ని మరింత పదిలం చేసుకున్నాడు. మరే బ్యాటర్ కూడా అతనికి దరిదాపుల్లో లేడు. డబ్ల్యూటీసీ చరిత్రలో 129 ఇన్నింగ్స్‌లు ఆడిన జోరూట్ 22 శతకాలు చేయగా.. స్టీవ్ స్మిత్ 13, మార్నస్ లబుషేన్ 11, కేన్ విలియమ్సన్ 11, శుభ్‌మన్ గిల్ 10 సెంచరీలతో తర్వాతి స్థానంలో నిలిచారు.అంతర్జాతీయ క్రికెట్‌లో ఇంగ్లండ్ తరపున అత్యధిక సెంచరీలు బాదిన బ్యాటర్ల జాబితాలో జోరూట్(59×) అగ్రస్థానంలో కొనసాగతుండగా.. అలిస్టర్ కుక్(38), కెవిన్ పీటర్సన్(32), గ్రహమ్ కోచ్(28), ఆంద్రూ స్ట్రాస్(27) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. అంతర్జాతీయ క్రికెట్‌లో 100 సెంచరీలతో సచిన్ టెండూల్కర్ అగ్రస్థానంలో ఉండగా.. విరాట్‌జోరూట్ సెంచరీతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ 74 ఓవర్లలో 9 వికెట్లకు 325 పరుగులు చేసింది. క్రీజులో జోరూట్(135 బ్యాటింగ్), జోఫ్రా ఆర్చర్(32 బ్యాటింగ్) ఉన్నాడు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్(6/71) ఆరు వికెట్లు తీయగా.. మైఖేల్ నెజర్, స్కాట్ బోలాండ్ తలో వికెట్ తీసారు.




## పోలీస్ కమిషనర్‌గా ఆర్‌సీబీ బ్యాటర్!




మహిళల వన్డే ప్రపంచకప్ విజేత, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) విధ్వంసకర వికెట్ కీపర్ రిచా ఘోష్‌ను వెస్ట్ బెంగాల్ ప్రభుత్వం.. సిలిగురి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్(ఏసీపీ)గా నియమించింది. డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఆూఖ) హోదాలో ఆమె ఈ బాధ్యతలు చేపట్టింది. వెస్ట్ బెంగాల్ డీజీపీ(డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్) శ్రీ రాజీవ్ కుమార్(ఐపీఎస్) చేతుల మీదుగా రిచా ఘోష్ బాధ్యతలు స్వీకరించింది.పోలీస్ డ్రెస్‌లో రిచా ఘోష్ డీజీపీని కలవగా.. ఈ ఫొటోలను ఎక్స్ వేదికగా వెస్ట్ బెంగాల్ పోలీస్ విభాగం పంచుకుంది. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. లేడీ సింగం రిచా ఘోష్ అని ఫ్యాన్స్ ఆమెపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. క్రికెటర్ నుంచి పోలీస్ అధికారిగా నియామకమైన రిచా ఘోష్ జీవిత ప్రయాణానికి సంబంధించిన వీడియోను కూడా వెస్ట్ బెంగాల్ పోలీసులు సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు.మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో భారత జట్టు విజేతగా నిలవడంలో 22 ఏళ్ల రిచా ఘోష్ కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. దాంతో వెస్ట్ బెంగాల్ ప్రభుత్వం తమ రాష్ట్ర ప్లేయర్ అయిన రిచా ఘోష్‌కు డీఎస్పీ ఉద్యోగంతో పాటు రూ.34 లక్షల క్యాష్ ప్రైజ్ అందజేసింది. అంతేకాకుండా బంగా బిభూషణ్ అనే బిరుదును ప్రకటించింది. రిచా ఘోస్ స్వస్థలమైన సిలిగురిలోని చందమణి టీ ఎస్టేట్ ప్రాంతంలో ఆమె పేరు మీద కొత్త క్రికెట్ స్టేడియం కూడా నిర్మిస్తామని ప్రకటించింది.పవర్ హిట్టర్ అయిన రిచా ఘోష్ 16 ఏళ్ల వయసులోనే అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసింది. ముఖ్యంగా ప్రపంచకప్ ఫైనల్లో దూకుడుగా ఆడి భారత్‌కు భారీ లక్ష్యాన్ని అందించింది. 8 మ్యాచ్‌లు ఆడిన రిచా ఘోష్ 39.16 సగటు 133.52 స్ట్రైక్‌రేట్‌తో 235 పరుగులు చేసింది. భారత బ్యాటర్లలో రిచా ఘోష్‌దే అత్యుత్తమ స్ట్రైక్‌రేట్. ఈ టోర్నీలో మొత్తం 12 సిక్స్‌లు బాదిన రిచా ఘోష్.. ఒక ఎడిషన్‌లో అత్యధిక సిక్స్‌లు బాదిన భారత ప్లేయర్‌గా నిలిచింది. వుమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ఆర్‌సీబీకి రిచా ఘోష్ ప్రాతినిథ్యం వహిస్తోంది.

## అలా ఆడలేకనే ఐపీఎల్‌కు వీడ్కోలు పలికా: ఆండ్రీ రస్సెల్



ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఆడలేకనే ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించానని వెస్టిండీస్ విధ్వంసకర బ్యాటర్ ఆండ్రీ రస్సెల్ తెలిపాడు. సుదీర్ఘకాలం కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్)కు ఆడిన రస్సెల్.. మినీ వేలానికి ముందు రిటైర్మెంట్ ప్రకటించాడు. అతని నిర్ణయం అందర్నీ ఆశ్చర్యానికి గురి చేసింది. తాజాగా ఓ వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రస్సెల్ తన రిటైర్మెంట్‌కు గల కారణాన్ని వెల్లడించాడు.'ఐపీఎల్ చాలా పెద్ద టోర్నీ. మ్యాచ్‌ల సంఖ్య ఎక్కువ. ప్రయాణాలు కూడా చేయాల్సి ఉంటుంది. ప్రాక్టీస్, జిమ్, వర్క్‌లోడ్‌ను సమతూకంగా చేసుకోవడం చాలా కష్టం. ఆల్‌రౌండర్‌గా నాకు మరింత సవాల్. నేను కేవలం బ్యాటింగ్ చేస్తేనే సరిపోదు. ఒక మ్యాచ్‌లో కనీసం రెండు ఓవర్లపాటు బౌలింగ్ చేయాలి. నేను చక్కగా బౌలింగ్ చేయగలిగాను అనుకున్నప్పుడే.. బ్యాటింగ్‌లో రాణిస్తాను.నేను కేవలం ఇంపాక్ట్ ప్లేయర్‌గా బ్యాటింగ్‌కు వచ్చి, సిక్స్‌లు కొడితే సరిపోతుందనుకోను. బ్యాటింగ్, బౌలింగ్ రెండూ చేసినప్పుడే నేను ఆటను ఆస్వాదించగలను.'అని చెప్పుకొచ్చాడు. ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన ఆండ్రీ రస్సెల్.. కోచ్‌గా తన కెరీర్ ప్రారంభించాడు. కేకేఆర్ యాజమాన్యం రస్సెల్‌ను పవర్ కోచ్‌గా నియమించుకుంది.ఇక రిటైర్మెంట్ ఎందుకు అన్ని ప్రశ్నించే సమయంలోనే ఆట నుంచి తప్పుకోవడం ఉత్తమమని భావించి ఈ నిర్ణయం తీసుకున్నానని రస్సెల్ తన రిటైర్మెంట్ ప్రకటనలో పేర్కొన్నాడు. 'హాయ్ కేకేఆర్ ఫ్యాన్స్.. నేను మీ రస్సెల్. ఐపీఎల్ నుంచి తప్పుకుంటున్నా. కేకేఆర్ నాకు ఎన్నో అవకాశాలను, అద్భుతమైన జ్ఞాపకాలను అందించింది. భారీ సిక్స్‌లు కొట్టడం, మ్యాచ్‌లు గెలవడంతో ఒక గొప్ప ఆటగాడిలా నన్ను మీ ముందుంచాయి. నిర్ణయం తీసుకుందాం అనుకుంటున్నప్పుడు ఇది నా కెరీర్‌లో బెస్ట్ నిర్ణయం అవుతుందని అనిపించింది. నేను ఐపీఎల్‌లో ఫేడౌట్ అవ్వాలని అనుకోవడం లేదు. ఓ లెగసీని అందించి వెళ్లాలని అనుకున్నాను.'అని రస్సెల్ పేర్కొన్నాడు. ఐపీఎల్‌లో 140 మ్యాచ్‌లు ఆడి 174.18 స్ట్రైక్‌రేట్‌తో 2651 పరుగులు చేశాడు. ఇందులో 12 హాఫ్ సెంచరీలున్నాయి. బౌలింగ్‌లో 9.51 ఎకానమీతో 123 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఒకసారి ఐదు వికెట్ల ప్రదర్శన కూడా చేశాడు.

## 4 మ్యాచ్‌లే ఆడతాం!.. ఐపీఎల్ వేలానికి ముందు విదేశీ ఆటగాళ్ల మెలిక

ఢిల్లీ: మరికొద్దిరోజుల్లో అబుదాబి వేదికగా నిర్వహించాల్సి ఉన్న ఐపీఎల్ (వేలానికి ముందు పలువురు విదేశీ ఆటగాళ్లు తాము సీజన్ మొత్తానికి అందుబాటులో ఉండలేమని కొత్త మెలిక పెట్టారు. గత సీజన్‌లో పంజాబ్ కింగ్స్‌కు ఆడిన జోష్ ఇంగ్లిస్.. 2026లో నాలుగు మ్యాచ్‌లు మాత్రమే ఆడతానని బీసీసీఐకి తెలిపాడు.వేలంలో భారీ ధర పలుకుతాడని అంచనాలున్న ఇంగ్లిస్.. అన్ని తక్కువ మ్యాచ్‌లు ఆడితే అతడిమీద ఫ్రాంచైజీలు ఆసక్తిచూపుతాయా? అన్నది ఆసక్తికరం. ఇంగ్లిస్‌తో పాటు ఆసీస్‌కే చెందిన అగర్, సదర్లండ్, రిలీ రూసో సైతం తాము కొన్ని మ్యాచ్‌లే ఆడతామని బీసీసీఐకి తెలిపారు.





# సినిమా



## వారణాసి కోసం రాజమౌళి అవతార్ స్కెచ్..?




మహేష్ రాజమౌళి ఇద్దరి కాంబినేషన్ లో వస్తున్న వారణాసి సినిమా రీసెంట్ గా వచ్చిన గ్లింప్స్ అదిరిపోయింది. సినిమా గ్లింప్స్ కోసమే రాజమౌళి ఫ్యాన్స్ కి పాస్ పోర్ట్ లు ఇచ్చి ఒక రేంజ్ లో హంగామా చేశారు. రామోజీ ఫిల్మ్ సిటీ మొత్తం సూపర్ స్టార్ ఫ్యాన్స్ తో హుశారెత్తేలా చేశారు. ఐతే వారణాసి గ్లింప్స్ చూసిన ఆడియన్స్ సినిమాపై మరింత అంచనాలు ఏర్పరచుకున్నారు. ఐతే జక్కన్న ప్రతి సినిమా ప్లానింగ్ ఒక రేంజ్ లో ఉంటుంది. సినిమా తీయడం కాదు దాన్ని ఎలా ప్రమోట్ చేయాలో కూడా రాజమౌళికి బాగా తెలుసు. తెలంగాణ ఉద్యమకారుల ఆగ్రహం సెన్సేషన్ గా అవతార్ సీరీస్ లు.. ఈ క్రమంలో రాజమౌళి వారణాసి కోసం అవతార్ ని వాడుకోవాలని చూస్తున్నాడు. జేమ్స్ క్యామెరూన్ డైరెక్షన్ లో అవతార్ సీరీస్ లు సెన్సేషన్ గా మారిన విషయం తెలిసిందే. అవతార్ 3వ ఫ్రాంఛైజ్ అవతార్ 3 ఫైర్ అండ్ యాష్ ఈ నెల 19న రిలీజ్ అవుతుంది. ఈ సినిమా ప్రదర్శనలో వారణాసి గ్లింప్స్ కూడా రిలీజ్ చేసేలా ప్లానింగ్ ఉందట. ఇప్పటికే హాలీవుడ్ మీడియా ఈ విషయాన్ని కన్ఫర్మ్ చేస్తూ కథనాలు రాస్తుంది. అవతార్ 3లో వారణాసి గ్లింప్స్ వదులుతున్నారట. దాంతో జేమ్స్ క్యామెరూన్ సినిమాతో పాటు రాజమౌళి వారణాసికి వరల్డ్ వైడ్ గా పబ్లిసిటీ దక్కుతుంది. అవతార్ 3 ప్రదర్శించే ప్రతి స్క్రీన్ లో వారణాసి గ్లింప్స్ వేస్తారా లేదా అన్నది క్లారిటీ రావాల్సి ఉంది. ఏది ఏమైనా వారణాసికి ఈ రేంజ్ పబ్లిసిటీ అది కూడా టీజర్ కే ఇంత భారీ ప్లానింగ్ ఉందంటే ఇక సినిమాకు రాజమౌళి ఎలాంటి ప్లాన్స్ వేస్తాడన్నది ఊహించడానికే క్రేజీగా ఉంది. ర్ టార్గెట్ తో రాజమౌళి అండ్ టీం ఈ సినిమాను అనుకున్న విధంగా పూర్తి చేయాలని చూస్తున్నారు. 2027 సమ్మర్ రిలీజ్ టార్గెట్ తో వారణాసి వస్తుంది. మహేష్ రుద్ర పాత్రలో కనిపిస్తున్న వారణాసి సినిమాలో రాముడిగా కూడా సర్ ప్రైజ్ చేస్తాడని తెలుస్తుంది. వారణాసి సినిమాలో మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కూడా నటిస్తున్నారు. ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు కీరవాణి మ్యూజిక్ అందిస్తున్నారు. వారణాసి సినిమా నుంచి ఇప్పటికే రిలీజైన సంచారి సాంగ్ ఆడియన్స్ నుంచి సూపర్ రెస్పాన్స్ తెచ్చుకోగా.. కుంభా పరిచయంగా రిలీజ్ చేసిన సాంగ్ కూడా అదిరిపోయింది. తో ఇంటర్నేషనల్ ఆడియన్స్ ని మెప్పించిన రాజమౌళి ఈసారి వారణాసి సినిమాతో హాలీవుడ్ ని షేక్ చేయాలని చూస్తున్నాడు. తో ఒక సాంగ్ కే అకాడమీ అవార్డ్ రాగా ఈసారి వారణాసి కోసం చాలా పెద్ద స్కెచ్ తోనే వెళ్తున్నారని తెలుస్తుంది.

## 'జైలర్' సీక్వెలా? ప్రీక్వెలా?

సూపర్ స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో 'జైలర్ 2' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే చాలా భాగం షూటింగ్ పూర్తయింది. రజనీకాంత్ సహా ప్రధాన పాత్రలపై కొన్ని షెడ్యూల్స్ పూర్తి చేసారు. అయితే ఈ సినిమా జైలర్ కి సీక్వెల్ అనే ఇంతవరకూ ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో మొదటి భాగంలో కొన్ని పాత్రలు ఎగ్జిట్ అవ్వడం...వాళ్ల స్థానాలను మరో నటులతో భర్తీ చేసినట్లు ప్రచారం జరిగింది. అదనంగా కొత్త స్టార్లు కూడా యాడ్ అయ్యారు. ఎస్. జె సూర్య, మిథున్ చక్రవర్తి కొత్తగా ఎంటర్ అయ్యారు. వర్త్ వర్మ మళ్లీ దిగాడు: కానీ తాజా సన్నివేశం చూస్తుంటే 'జైలర్' కి సీక్వెల్ కాదు..ప్రీక్వెల్లా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రధానంగా మలయాళ నటుడు వినాయకన్ మళ్లీ ఎంటర్ అవ్వడంతో ఆ డౌట్ రెయిజ్ అయింది. 'జైలర్' క్లైమాక్స్ లో వినాయకన్ నటించిన ( వర్మ) పాత్ర చనిపోతుంది. ఒకవేళ సీక్వెల్ అయితే గనుక చనిపోయిన పాత్ర కొనసాగదు. ప్రీక్వెల్ అయితే ఆ ఛాన్స్ కనిపిస్తుంది. వర్మ పాత్ర గతాన్ని ఇంకా లోతుగా చెప్పడానికి అవకాశం ఉంటుంది. అలాగే జైలర్ లో నటించిన మోహన్ లాల్ పేరు తొలుత ప్రచారంలోకి వచ్చినా? రెండవ భాగంలో ఆయన నటించడం లేదన్న వార్తలు వేడెక్కించాయి. తెలంగాణ ఉద్యమకారుల ఆగ్రహం కొత్త పాత్ర? రీప్లేస్ చేస్తున్నారా: కానీ తాజాగా మోహన్ లాల్ కూడా షూటింగ్ లో జాయిన్ అయ్యారు. కొత్తగా మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి ఓ కామి యో పాత్రకు ఎంపికయ్యారు. బాలయ్య నో చెప్పడంతో అతడి స్థానంలో సేతుపతిని తీసుకున్నారా? ఇది కొత్త పాత్ర? అన్నది క్లారిటీ లేదు. శివ రాజ్ కుమార్ కూడా షూట్ లో జాయిన్ అవుతున్నాడు. అలాగే రజనీ గత జీవితాన్ని ఈ కథలో




చెప్పబోతున్నారు అన్నది మరో ఆసక్తిర విషయం. దీంతో 'జైలర్' కి ప్రీక్వెల్ అన్న సందేహాలు బలపడు తున్నాయి. మరి ఈ ప్రచారంలో వాస్తవాలు తెలియాల్సి ఉంది. సినిమా మొదలైన నటి నుంచి నెల్సన్ పెద్దగా అప్ డేట్స్ కూడా ఇవ్వలేదు. రిలీజ్ తేదీ ఇదేనా: షూటింగ్ విషయాలు కూడా గోప్యంగా ఉంచుతున్నారు. ఓ సందర్భంలో రజనీకాంత్ రిలీజ్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది జూన్ లో రిలీజ్ చేస్తామన్నారు. దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. రజనీకి సరైన సమాచారం లేకుండా అలాంటి ప్రకటన చేసారని వార్తలొచ్చాయి. కానీ తాజా సమాచారం ఏంటంటే జూన్ 12న చిత్రం రిలీజ్ చేస్తున్నట్లు కోలీవుడ్ మీడియాలో కొత్త కథనాలు ఊపందు కున్నాయి. మరి ఇప్పటికైనా మేకర్స్ అసలు రిలీజ్ వివరాలు వెల్లడిస్తారేమో చూడాలి.

## రెండేళ్ల తర్వాత వచ్చినా అదే పరిస్థితి...!

రోహిత్ శెట్టి దర్శకత్వంలో 2022 సంవత్సరంలో వచ్చిన సర్కస్ సినిమాతో రణవీర్ సింగ్ చివరిసారి హీరోగా ప్రేక్షకులను అలరించాడు. మధ్యలో ఒకటి రెండు సినిమాల్లో కనిపించినప్పటికీ అవి కేవలం గెస్ట్ రోల్స్ కావడంతో అభిమానులను సంతృప్తి పరచలేదు. ఎట్టకేలకు రణవీర్ సింగ్ తన దురంధర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. గత ఏడాది కాలంగా రణవీర్ సింగ్ నటిస్తున్న దురంధర్ సినిమాపై అంచనాలు పెరుగుతూ వచ్చాయి. ఆయన కెరియర్ లోనే అత్యధిక బడ్జెట్ తో నిర్మిస్తున్న సినిమా అంటూ నిర్మాణ సంస్థ ప్రచారం చేసింది. ఆదిత్య దార్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా నేడు ప్రేక్షకుల ముందుకు మేకర్ తీసుకొచ్చారు. సినిమా మేకింగ్ సమయంలో ఉన్నంత ఆసక్తి విడుదల సమయంలో ప్రేక్షకుల్లో క్రియేట్ చేయడానికి సాధ్యమైనట్లు ప్రమోషన్లు నిర్మాతలు చేయడంలో విఫలమయ్యారు. దర్శకుడు సినిమాను ఎంత క్రియేటివ్ గా తీశాడో తెలియదు కానీ ప్రమోషన్ విషయంలో మాత్రం పూర్తిగా విఫలం అయ్యాడు అంటూ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రణవీర్ సింగ్ హీరోగా నటించిన... రణవీర్ సింగ్ హీరోగా నటించిన ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్స్ సంజయ్ దత్, అక్షయ్ ఖన్నా, ఆర్ మాధవన్, అర్జున్ రాంపాల్, సారా అర్జున్ వంటి ప్రముఖులు నటించారు. మొదట ఈ సినిమా మేజర్ మోహిత్ శర్మ జీవితం ఆధారంగా రూపొందించినట్లు వార్తలు వచ్చాయి. దాంతో ఆయన కుటుంబ సభ్యులు తమ అనుమతి లేకుండా సినిమాను రూపొందిస్తున్నారు అంటూ కోర్టును ఆశ్రయించారు. దాంతో దర్శకుడు ఆదిత్య దార్ ఈ సినిమా పూర్తిగా కల్పిత కథ అని, ఎవరి జీవిత చరిత్రను మేము చూపించబోవడం లేదని పలు మీడియా సమావేశాల్లో చెప్పుకొచ్చాడు. ఎప్పుడైతే మోహిత్ శర్మ జీవిత కథ కాదు అంటూ ఈ సినిమా గురించి ప్రకటన వచ్చిందో అప్పటి నుండి బజ్ తగ్గుతూ వచ్చింది. కానీ సినిమా షూటింగ్ పూర్తి అయిన తర్వాత ప్రమోషన్ కార్యక్రమాల సమయంలో చిత్ర యూనిట్ సభ్యులకు బజ్ పెంచే అవకాశం ఉంది. కానీ ప్రమోషన్ ని వాడుకొని సినిమా బజ్ క్రియేట్ చేయడంలో మేకర్స్ విఫలమయ్యారు. హీరో రణవీర్ సింగ్ ని ఉపయోగించుకొని సినిమాను జనాల్లోకి తీసుకువెళ్లడానికి ఆసక్తికరంగా ప్రమోషన్ కార్యక్రమాలు చేయలేకపోయారు. దాంతో సినిమాకు ముందస్తు బజ్ క్రియేట్ కాలేదు. తెలంగాణ ఉద్యమకారుల ఆగ్రహం దురంధర్ నేడే విడుదల సినిమా ట్రైలర్ విడుదలైన తర్వాత తప్పకుండా



ఆకట్టుకుంటుందని అంత భావించారు. భారీతనం కొట్టొచ్చినట్లు కనిపించింది, అయితే యానిమల్ సినిమాలో మాదిరిగా ఈ సినిమాలో కూడా ఎక్కువ హింస ఉంది అనే అభిప్రాయాన్ని ప్రేక్షకులు వ్యక్తం చేశారు. పైగా ఈ సినిమా కేవలం యాక్షన్ కోసమే చూడాలి అన్నట్లుగా ట్రైలర్ ఉండడంతో ఫ్యామిలీ ఆడియన్స్ ఆసక్తి చూపించలేదు అనేది కొందరి అభిప్రాయం. మొత్తానికి సినిమా నేడు విడుదల అయ్యింది. వారం ముందే ప్రారంభం అయిన అడ్వాన్స్ బుకింగ్ లో ఏమాత్రం సందడి కనిపించలేదు. సినిమా విడుదల తర్వాత అయినా టాక్ ప్రభావం ఉంటుందేమో అని మేకర్స్ ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాను దాదాపుగా 200 కోట్ల రూపాయల బడ్జెట్ తో నిర్మించామని ఒక జాతీయ మీడియా సంస్థకు చెందిన ప్రతినిధితో నిర్మాత చెప్పినట్లు తెలుస్తోంది. అంతకు మించి కూడా ఖర్చు చేసి ఉండవచ్చని ట్రైలర్ చూస్తే అనిపిస్తుంది. కానీ సినిమా లో మ్యాటర్ ఎంత ఉంది అనేది మాత్రం ఇప్పుడే చెప్పలేం ఈరోజు తర్వాత వచ్చే టాక్ ను బట్టి ఫలితం ఉంటుంది. ఒక స్టార్ హీరో రెండు సంవత్సరాలు గ్యాప్ తీసుకొని వస్తున్నాడు అంటే ఆయన అభిమానుల్లో కచ్చితంగా ఆసక్తి అంచనాలు భారీగా ఉంటాయి. రణవీర్ సింగ్ కి ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ చిన్నది ఏం కాదు, ఆయన సాధించిన హిట్స్ చిన్నవి కాదు. అందుకే దురంధర్ సినిమాకి మంచి ఓపెనింగ్ ఉంటుందని అంతా భావించారు. కానీ సినిమా బాక్సాఫీస్ వద్ద పేలవమైన ఓపెనింగ్ రాబట్టింది. సినిమా హిట్ టాక్ దక్కించుకుంటే తప్పితే భారీ కలెక్షన్స్ వచ్చే పరిస్థితి లేదు. మినిమం ఓపెనింగ్స్ లేకపోవడంతో బాలీవుడ్లో ప్రస్తుతం ఉన్న పరిస్థితికి ఇది అద్దం పడుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



## క్రిస్మస్ రేసులో బాలయ్య.. 'అఖండ' కొత్త డేట్ ఇదేనా?

నందమూరి అభిమానులు ప్రస్తుతం గందరగోళంలో ఉన్నారు. గురువారం రాత్రి జరగాల్సిన ప్రీమియర్స్ ఆగిపోవడం, ఆ వెంటనే సినిమా వాయిదా పడటం వారికి మింగుడుపడని విషయం. థియేటర్ల వరకు వచ్చి వెనుతిరిగిన ఫ్యాన్స్, అసలు సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందా అని ఎదురుచూస్తున్నారు. ఈ సస్పెన్స్ కు ఎండ్ కార్డ్ ఎప్పుడు పడుతుందో తెలియక సోషల్ మీడియాలో రకరకాల ప్రశ్నలు వేస్తున్నారు. సినిమా ఆగిపోవడానికి కారణమైన ఆర్థిక, న్యాయపరమైన చిక్కులను పరిష్కరించుకోవడంలో నిర్మాతలు తలమునకలై ఉన్నారు. ఈరోస్ సంస్థతో ఉన్న వివాదం కోర్టు పరిధిలో ఉండటంతో, అది క్లియర్ అయితే తప్ప ముందడుగు పడదు. అయితే తెర వెనుక చర్చలు మాత్రం స్పీడ్ గానే జరుగుతున్నాయని, త్వరలోనే ఒక గుడ్ న్యూస్ వింటామని ఇండస్ట్రీ సర్కిల్స్ లో టాక్ గట్టిగానే వినిపిస్తోంది. చాలామంది ఈ వారంలోనే లేదా డిసెంబర్ 12న సినిమా వస్తుందని ఆశపడ్డారు. సమస్య చిన్నదే అయితే వెంటనే రిలీజ్ చేయొచ్చు. కానీ పరిస్థితి చూస్తుంటే ప్రమోషన్స్ కు మళ్లీ టైమ్ తీసుకుని, పర్ఫెక్ట్ గా ప్లాన్ చేయాలని టీమ్ డిసైడ్ అయినట్లుంది. అందుకే ఈ వారం, వచ్చే వారం కాకుండా కొంచెం గ్యాప్ తీసుకోవడమే బెటర్ అని భావిస్తున్నారట. హడావిడిగా వచ్చి ఇబ్బంది పడటం కంటే, కూల్ గా రావడమే మంచిదని డిసైడ్ అయ్యారు. పరిశ్రమ వర్గాల నుంచి అందుతున్న



తాజా సమాచారం ప్రకారం, 'అఖండ 2: తాండవం' చిత్రాన్ని అయితేనే సేఫ్ అని భావిస్తున్నారట. అప్పటికి అన్ని లీగల్ ఇష్యూస్ క్లియర్ చేసుకుని, గ్రాండ్ గా రిలీజ్ చేయాలనేది మేకర్స్ ప్లాన్. క్రిస్మస్ బరిలో బాలయ్య దిగితే బాక్సాఫీస్ షేక్ అవ్వడం ఖాయం. ఇప్పటికే డిసెంబర్ 25న చాంపియన్, శంభాల, పతంగ్ లాంటి సినిమాలు రిలీజ్ కు రెడీగా ఉన్నాయి.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**